# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :90 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 30-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## కౌంటింగ్ కోసం 20 కంపెనీల బలగాలు

గుంటూరు,పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్లు, దాడులను దృష్టిలో ఉంచుకొని కౌంటింగ్ నాటికి రాష్ట్రానికి 20 కంపెనీల బలగాలను రప్పిస్తున్నట్లు ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. కౌంటింగ్ రోజు, ఆ తర్వాత కూడా ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్టాంరగ్ రూమ్‌లను సోమవారం ఆయన పరిశీలించారు. మూడంచెల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్టాంరగ్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు భౌతికంగా రెండు పర్యాయాలు స్టాంరగ్ రూమ్‌లను పరిశీలించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. పల్నాడులో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, కేవలం పోలింగ్ తర్వాత మాత్రమే అల్లర్లు జరిగాయని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌పై ప్రణీత్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు




హైదరాబాద్,ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న మాజీ డీఎస్పీ ప్రణీతరావు తన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడించారు. ట్యాపింగ్‌లో భాగంగా అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్ సహా ప్రభుత్వ పెద్దల సూచనలతో 1200 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు ప్రణీత్‌రావు పేర్కొన్నాడం సంచలనం రేపుతుంది. బీఆరెస్‌కు వ్యతిరేకంగా వ్యవహారించే ప్రతిపక్ష రాజకీయ నేతల ఫోన్లు, వారి కుటుంబ సభ్యుల ఫోన్లు, మీడియా పెద్దల ఫోన్లు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేసినట్లుగా తెలిపాడు. అలాగే ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వారి ఫోన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ చేసినట్లుగా తన వాంగ్మూలంలో ప్రణీత్‌రావు పేర్కొన్నాడు. ఎనిమిది ఫోన్లో ద్వారా ఎప్పటికప్పుడు సిబ్బందితో టచ్‌లో ఉంటూ ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని నడిపించినట్లుగా పోలీసుల విచారణలో వెల్లడించాడు.అధికారికంగా మూడు, అనధికారికంగా ఐదు ఫోన్లతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసినట్లుగా ప్రణీత్‌రావు తెలిపాడు. ప్రతిపక్షాలకు ఆర్థిక సాయం చేస్తున్న వాళ్ల డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకుని, ఆ డబ్బు మొత్తాన్ని ఎవరికీ అనుమానం రాకుండా హవాలా నగదు అంటూ రికార్డులో చూపించామని వెల్లడించడం ఆసక్తికరం. ఫోన్ ట్యాపింగ్ కోసం కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్ సాయం తీసుకున్నామని, ల్యాబ్‌కు చెందిన శ్రీనివాస్, అనంత్‌ల సాయంతో ట్యాపింగ్ విస్తృతం చేశామని తన వాంగ్మూలంలో ప్రణీత్‌రావు బయటపెట్టాడు. అలాగే ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు సహాయంతో 17 సిస్టంల ద్వారా ఫోన్ ట్యాపింగ్ చేశామని, రెండు లాగర్ రూమ్‌లలో, 56 మంది సిబ్బందితో ఫోన్ ట్యాపింగ్ చేసినట్లుగా తెలిపాడు.ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు నుంచి ట్యాపింగ్ నిలిపివేశామని, కాంగ్రెస్ రాగానే ఫోన్ ట్యాపింగ్ మొత్తం ఆపివేయమని ప్రభాకర్‌రావు చెప్పాడని, ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్ళిపోతూ ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారం మొత్తాన్ని ధ్వంసం చేయాలని ఆదేశించాడని ప్రణీత్‌రావు పేర్కొన్నాడు. ప్రభాకర్‌రావు ఆదేశాలకతో 50కొత్త హార్డ్ డిస్కులు తెచ్చి పాత వాటి స్థానంలో కొత్త హార్డ్ డిస్క్ లు ఫిక్స్ చేశామని తెలిపాడు. అలాగే 17 హార్డ్ డిస్క్‌లలో అత్యంత కీలక సమాచారం ఉందని, ఆ 17 హార్డ్ డిస్క్‌లను కట్టర్‌లతో కట్ చేసి ధ్వంసం చేసి పెద్ద ఎత్తున ఉన్న సీడీఆర్‌తో ఐడీపీఆర్ డేటా మొత్తాన్ని కాల్చివేశామని చెప్పాడు. పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్‌లు,లాప్ ట్యాప్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ డాటాను ధ్వంసం చేసి, వాటిని నాగోల్ మూసీ, ముసరాంబాద్‌లో మూసీలో పడేశామని, ధ్వంసం చేసిన సెల్‌ఫోన్లు, పెన్ డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేశామని ప్రణీత్‌రావు తన వాంగ్మూలంలో వెల్లడించం జరిగింది.ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు టాస్క్‌ఫోర్సు మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఏసీపీలు భుజంగరావు, తిరుపతన్నల వాంగ్మూలా లో వెల్లడైన సంచలన విషయాలు హాట్ టాపిక్‌గా మారగా, ప్రణీత్‌రావు వాంగ్మూలంలోనూ మరిన్ని విషయాలు వెలుగుచూశాయి. దీంతో అప్పటి బీఆరెస్ ప్రభుత్వం, ఫోన్ ట్యాపింగ్ బృందంపై బాధిత ప్రతిపక్షాలు, నాయకులు, వ్యాపారులు, జర్నలిస్టులు మండిపడుతూ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మీకు గుడి కట్టి.. దోక్లా సమర్పిస్తాం: మోదీపై దీదీ సెటైర్

కోల్‌కతా: పరమాత్ముడే తనను ఓ కారణం కోసం ఈ భూమ్మీదకు పంపినట్లు ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను బెంగాల్ సీఎం మమతా బెనర్జీ(మమతా బెనర్జీ) తప్పుపట్టారు. దేవుళ్లు రాజకీయాలు చేయవద్దు అని, హింస జరిగేలా రెచ్చగొట్టవద్దు అని ఆమె అన్నారు. కోల్‌కతాలో ఓ ర్యాలీలో పాల్గొన్నదీదీ మాట్లాడుతూ.. ఒక వేళ మోదీ తనకు తాను దేవుడిగా భావిస్తున్నాను, ఆయన కోసం ఓలయాన్ని నిర్మించాలని, అక్కడే ఆయన ఆసీనులవుతారని, ఈ దేశాన్ని ఇబ్బంది పెట్టడం ఆమె. దేవుళ్లకే దేవుడిని అని ఒకరు అంటున్నారని, జగనాథుడే తన భక్తుడు అని ఒకరు అంటున్నారని, ఒకవేళ ఆయన దేవుడే అయితే, ఆయన రాజకీయాలు చేయవద్దు అని, అల్లర్లు జరిగేలా రెచ్చగొడదు అని, ఆయనమ కోసం ఆలని నిర్మించారు మర్పిస్తామని, ఆయనకు డోక్లా కూడా నైవేద్యం పెడుతామని దీదీ సెటైర్ వేశారు.దేవుడు పంపిన దూతను తాను అని ఇటీవల ప్రధాని మోదీ ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇక పూరీ జగన్నాథుడు ప్రధాని మోదీకి భక్తుడు అని బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర అన్నారు.



ఎంతో మంది ప్రధానులతో పనిచేశానని, అటల్ బిహారీ వాజ్‌పేయి తనను ఎంతో ఇష్టపడేవారని, మన్మోహన్ సింగ్, రాజీవ్ గాంధీ, నర్సింహారావు, దేవ గౌడలతో కలిసి పని చేశానని, ఇలాంటి ప్రధానిని ఎప్పుడూ చూడలేదని అన్నారు.

## రఫాలో ఇజ్రాయెల్ దాడులను ఖండించిన అమెరికా



అమెరికా:రఫా (రఫా) నగరంలో ఇజ్రాయెల్ (ఇజ్రాయెల్) ఆదివారం జరిపిన దాడులను అగ్రరాజ్యం అమెరికా ఖండించింది. మహిళలు, పిల్లలు సహా పెద్ద ఎత్తున మరణాలు సంభవించడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. దాడి దృశ్యాలు కలచివేసేలా ఉన్నాయని, చూస్తుంటే గుండె తరుక్కుపోతున్నదని.'రఫాలో ఇజ్రాయెల్ రక్షణ దళాలు జరిపిన దాడుల్లో పదుల సంఖ్యలో పౌరులు మరణించిన దృశ్యాలు క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. అవన్నీ చూస్తుంటే హృదయం తరుక్కుపోతోంది. చాలా భయానకంగా ఉన్నాను. హమాస్‌తో జరుగుతున్న ఈ పోరులో సామాన్యులకు ఎలాంటి హాని జరగొద్దు. హమాస్‌కు బుద్ధిచెప్పే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. అయినా అది సామాన్య పౌరులకు ఎలాంటి ముప్పు తలపెట్టొద్దు. అందుకోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. హమాస్ పెద్ద తలకాయల్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. అదే సమయంలో పౌరుల ప్రాణాలు కూడా ముఖ్యమనే పరిశీలన గుర్తుంచుకోవాలి' అని వైట్‌హౌస్‌లోని జాతీయ భద్రతా మండలి వ్యూహాత్మక సమాచార విభాగం సమన్వయకర్త జాన్ కిర్బీ పేర్కొన్నారు.రఫాలో భూతల దాడులు అవసరం లేదని తాము భావిస్తున్నామని కిర్బీ అభిప్రాయం. నిరంతరం ఇజ్రాయెల్‌తో చర్చలు జరుపుతున్నామని, పరిస్థితిని సమీక్షిస్తున్నామని. మరోవైపు రఫాలో ఇజ్రాయెల్ దాడి తర్వాత కూడా ఆ దేశం పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ విధానంలో ఎలాంటి మార్పు లేదని వైట్‌హౌజ్ స్పష్టం చేసింది. దాంతో ఇజ్రాయెల్ విషయంలో అమెరికా నిర్దేశించుకున్న హద్దులు ఇంకా ఆ దేశం మీరలేదనే విషయం వెల్లడవుతోందని నిపుణులు చెబుతున్నారు.రఫాలో ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. 200 మందికిపైగా గాయపడ్డారు. ఇప్పటివరకు గాజ పోరులో అత్యంత పాశవికమైన దాడుల్లో ఒకటిగా దీన్ని చూస్తున్నారు. దాడి జరిగిన తల్ అల్ సుల్తాన్ ప్రాంతాన్ని సురక్షితమైనదిగా ఇజ్రాయెలే ప్రకటించింది. దాంతో చాలా మంది ఇక్కడకు వచ్చి తలదాచుకుంటున్నారు. ఇప్పుడు ఆ ప్రాంతంపైనే దాడి చేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అయినప్పటికీ ఇజ్రాయెల్ దాడుల్లో సోమవారం రాత్రి, మంగళవారం మరో 37 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.

## ధ్యానం లోకి మోడీ...ఈసారి ఆ దిక్కు నుంచి !



న్యూఢిల్లీ,నరేంద్ర మోడీ 2019 నుంచి ఒక కొత్త ఒరవడిని అనుసరిస్తున్నారు. రెండున్నర నెలల పాటు విపరీతంగా ప్రచారం చేయడం ఆ మీదట ఆధ్యాత్మిక క్షేత్రంలో ధ్యానముద్రలో ఉండిపోవడం. గత ఎన్నికల ప్రచారం తరువాత మోడీ ఉత్తరాదిన కేదారనాథ్ గుహలలో ధ్యానం చేశారు. అలా ఆయన మూడు రోజుల పాటు చేశారు.ఆ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 304 సీట్లు సాధించింది. ఎన్డీయే కూటమి తో కలుపుకుంటే 330 దాకా సీట్లు దక్కాయి. అలా మోడీ ధ్యానం తో ఇహం పరం రెండూ సాధించారు. ఈసారి కూడా ఆయన ధ్యాన ముద్రలోకి వెళ్తున్నారు. కానీ ఈసారి ఆయన దక్షిణ దిక్కున ధ్యాన దీక్ష తీసుకుంటున్నారు. ఆయన ఈ నెల 30న తమిళనాడుకు వస్తారు. అక్కడ నుంచి కన్యాకుమారి కి వెళ్తారు. వివేకానంద రాక్ మెమోరియల్ ను సందర్శిస్తారు. వివేకానంద రాక్ వద్ద మే 30 నుంచి జూన్ 1 సాయంత్రం వరకూ మూడు రోజుల పాటు మోడీ ధ్యానం చేస్తారు.గతంలో వివేకానందుడు ఇక్కడే ధ్యానం చేశారు. సరిగ్గా ఆ ప్రాంతాన్ని మోడీ ఎంచుకుంటున్నారు. మోడీ ఈసారి కూడా ధ్యానంలో కఠిన నిబంధనలు అనుసరించనున్నారు. ఆ మూడు రోజులూ ఆయన శ్వాస మీద దృష్టి పెట్టి ఉంటారు.ఈ కఠోరమైన దీక్ష తరువాత ఆయన జూన్ 1వ తేదీ సాయంత్రం మాత్రమే తిరిగి ఐహిక ప్రపంచంలోకి వస్తారు. ఒక విధంగా ఇది మోడీ మార్క్ ట్రెండ్.ఆయన ధ్యానానికి ఎంతో శక్తి ఉంది అని అంటారు. దేశంలో ఈసారి బీజేపీకి సొంతంగా 370 సీట్లు, ఎన్డీయేకు 400 సీట్లు టార్గెట్ గా మోడీ పెట్టుకున్నారు.దాంతో వాటిని సాధించగలమని ఆయన బలంగా నమ్ముతున్నారు.జూన్ 1వ తేదీ సాయంత్రం తో చివరి విడత పోలింగ్ పూర్తి అవుతుంది. అదే రోజు సాయంత్రం ఆరు గంటల నుంచి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు టీవీ చానళ్లలో ప్రారంభం అవుతాయి.మరి జూన్ 4 ఫలితాల కంటే ముందే మూడ్ ఆఫ్ ది నేషన్ ఏంటో అవి తెలియచేస్తాయి.అలా మోడీ ధ్యాన ముద్రను విడిచిన తరువాత తొలి ఫలితం ఎలా ఉంటుందో కూడా స్వయంగా చూస్తారు అన్న మాట.

## బెయిల్ పొడిగింపు కోరడం హాస్యాస్పదం...

న్యూఢిల్లీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ పొడిగింపు కోరుతూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంపై కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్పూర్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. ఈ వ్యవహారానికి సంబంధించి కేజ్రీవాల్ ముసుగు తొలగిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు.

47 డిగ్రీల సెల్సియస్‌లో కేజ్రీవాల్ రోడ్‌షోల్లో పాల్గొంటున్నారని, కానీ అదే సమయంలో అనారోగ్యం పేరుతో బెయిల్ పొడిగింపును కోరుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ మోదీ ఫోబియాతో బాధపడుతున్నదని ప్రియాంక గాంధీ ప్రకటనను ఉద్దేశించి అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ పేదరిక నిర్మూలనకు కృషిచేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ 60 ఏండ్ల పాటు ప్రజలను మోసగించిందని దుయ్యబట్టారు. అమేథి, రాయ్‌బరేలిలో గతంలో మరుగుదొడ్లు ఉండేవి కాదని, మురికి వాడలు ఉండేవని ఆయన గుర్తుచేశారు.మోదీ 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశారని పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు భారీ షాక్ తగిలింది. తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను




మరో ఏడు రోజులు పొడిగించాలంటూ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.అయితే కేజ్రీవాల్ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకునేందుకు సుప్రీం నిరాకరించింది. ఆయన పిటిషన్‌పై విచారణ చేపట్టబోమని బుధవారం స్పష్టం చేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించేందుకు కేజ్రీవాల్‌కు ఇదివరకే అవకాశం ఇచ్చినందున ఈ పిటిషన్‌ను విచారించడం సాధ్యం కాదని కోర్టు రిజిస్ట్రీ తెలిపింది.

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు..



న్యూఢిల్లీ,ఢిల్లీ,మే29: ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని పిటిషన్ దాఖలు చేయగా దానిని కోర్టు తిరస్కరించింది. కేజ్రీవాల్ దరఖాస్తును స్వీకరించేందుకు కోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లే స్వేచ్ఛ కేజ్రీవాల్‌కు ఇచ్చింది. కేజ్రీవాల్ దరఖాస్తు విచారణకు అర్హమైనది కాదు. ఇప్పుడు సీఎం కేజ్రీవాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. మే 10న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. జూన్ 2న తీహార్ జైలులో లొంగిపోవాలని కోరారు. మే 17న పీఎంఎల్ఏ కేసులో అతని అరెస్టు చట్టబద్ధత పై సవాలు చేస్తూ ఈడీపై ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం, సుప్రీంకోర్టులోని మరో బెంచ్ కూడా కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించడానికి నిరాకరించింది. సీజేఐ డీవై చంద్రచూడ్‌ను సంప్రదించాలని కోరింది. అరవింద్ కేజ్రీవాల్ అకస్మాత్తుగా ఆరేడు కిలోల బరువు తగ్గినందున అనేక వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్ వ్యవధిని ఏడు రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. తిరిగి జైలుకు వెళ్లేందుకు కోర్టు నిర్దేశించిన జూన్ 2న కాకుండా జూన్ 9న లొంగిపోవాలని కేజ్రీవాల్ మే 26న దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు.అతని బరువు ఆరేడు కిలోల వరకు తగ్గిందని, అతని కీటోన్ స్థాయి చాలా ఎక్కువగా ఉందని, ఇది తీవ్రమైన కిడ్నీ, గుండె జబ్బులు, క్యాన్సర్‌కు కూడా సూచిక అని పిటిషన్‌లో పేర్కొంది. ముఖ్యమంత్రికి పీఈటీ–సీటీ స్కాన్‌తోపాటు కొన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మే 10న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జూన్ 1వ తేదీ వరకు అంటే 21 రోజుల వరకు కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దాని ప్రకారం జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. దీనికి ఒకరోజు ముందుగా ఏడో, చివరి దశ ఓటింగ్ జరగనుందిఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఈడీ కేజ్రీవాల్ పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుడిగా చేర్చింది. ఈ కుంభకోణంతో ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు, పార్టీకి సంబంధం ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ కుంభకోణంలో ప్రధాన కుట్రదారు అరవింద్ కేజ్రీవాల్ అని, ఇందులో ఇతర ఆప్ నేతలు, ప్రైవేట్ వ్యక్తులు కూడా ఉన్నారని ఈడీ ఆరోపించింది.

## ఎడ్లను అక్రమంగా తరలిస్తున్న ముఠా పట్టివేత

సూర్యాపేట,మే29: ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న నలుగురు తమిళనాడు వాసులను సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటిని తరలిస్తున్న కంటైనర్‌లో ఊపిరాడక 15 ఎద్దులు మృతి చెందినట్లు గుర్తించారు. సుమారు 26 ఎద్దులను తరలిస్తున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట నుంచి ఏపీ వైపు వెళ్తుండగా కంటైనర్ పోలీసులకు పట్టుబడింది. మృతిచెందిన ఎద్దులకు పశువైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

## అదుపుతప్పిన బ్రిజ్ భూషణ్ కుమారుడి కారు ... ఇద్దరు యువకులు మృతి



యుపి : బిజెపి నేత బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కాన్వాయ్‌లో ఉన్న ఫార్చ్యూనర్ కారు అదుపుతప్పి బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం ఉత్తరప్రదేశ్‌లోని గోండాలో జరిగింది. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు పాదచారులకు తీవ్రగాయాలయ్యాయి.కల్నల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హుజూర్‌పూర్–బహ్రైచ్ రైల్వే క్రాసింగ్ సమీపంలో ఈరోజు ఉదయం, కైసర్‌గంజ్ లోక్‌సభ స్థానం నుండి బిజెపి అభ్యర్థి.. సిట్టింగ్ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కాన్వాయ్‌లో ఉన్న ఫార్చ్యూనర్ కారు అదుపు తప్పింది. వేగంగా వస్తున్న ఈ కారు బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు కొంత దూరంలో పడిపోయారు. మరో ఇద్దరు పాదచారులను కూడా కారు ఢీకొట్టడంతో వారిద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. వాహనం ముందు భాగం బాగా దెబ్బతింది. కారులోని ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో కారులో ఉన్నవారంతా సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదం తర్వాత జరిగిన కారులో ఉన్నవారంతా అక్కడినుండి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులందరినీ వెంటనే స్థానిక సీహెచ్‌సీకి గుర్తించారు. బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతులు రెహాన్ ఖాన్, షెహజాద్ ఖాన్‌లుగా పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే ప్రజలంతా సీహెచ్‌సీ వద్ద గుమిగూడారు. ఆగ్రహంతో సీహెచ్‌సీని ముట్టడించారు. సమాచారం అందిన వెంటనే జిల్లా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం. ఈ మృతులోడు రెహాన్ ఖాన్ తల్లి చందాబేగం కల్నల్‌గంజ్ కొత్వాలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మార్గమధ్యంలో ఛతై పూర్వ బస్ స్టాప్ కంటే ముందు ఎదురుగా వస్తున్న ఫార్చ్యూనర్ వాహనం యుపి 32 హెచ్‌డబ్ల్యు 1800 అజాగ్రత్తగా అతివేగంతో వచ్చి కుడివైపుకు వచ్చి బైక్‌ను ఢీకొట్టింది.

**సంపాదకీయం**

**గురువారం 30-05-2024**

# ఎన్నికల ప్రక్రియను సంస్కరించాల్సిందే !

సుదీర్ఘంగా సాగుతున్న ఎన్నికల ప్రక్రియ..అదేపనిగా పలురకాల ఎన్నికలు..వేలాదికోట్ల రూపాయాల దుర్వినియోగం ప్రస్తుతం చూస్తున్నాం. ఇంతగా దేశమంతా ఎన్నికల కోసమే కసరత్తు జరిగితే అభివృద్ధి ఎలా జరుగుతుంది. ఇలా చూస్తూపోతే..ఎన్నికలు జరుపుకుంటూ పోతే ఇంకేన్నళ్లయినా నవభారతం ఎక్కడ సాధ్యం అవుతుంది. ఎక్కడ నిరుద్యోగం పోతుంది. ఎక్కడ ఆకటి చావులు పోతాయి. ఎక్కడ అభివృద్ధి సాగుతుంది. ఇది ప్రజలు ఆలోచించాలి. రాజకీయ నాయకులు వారి అసవరాల కోసం ఎన్నికల జమానాల ను సృష్టిస్తున్నారు. వారి స్వార్థం కోసం వరుస ఎన్నికలు కోరుకుంటున్నారు. ఈ తతంగం ఇక ఆగిపోతే తప్ప దేశానికి మరోమార్గం లేదు. అందుకు జమిలి ఎన్నికల నిర్వహణ తొలి అడుగుగా భావించాలి. ఎందుకంటే అదేపనిగా ఎన్నికలు జరగడం సరికాదు. తెలంగాణనే తీసుకుంటే నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు మేలో అంటే ఆరునెలల వ్యవధిలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. వారం రోజుల వ్యవధిలో ఓ ఎమ్మెల్సీ ఎన్నికకు ఉప ఎన్నిక జరిగింది. అలాగే అంతకుముందే పాలమూరులో మరో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరిగింది. అలా కాకుండా ఒకే దఫాలో ఎన్నికలు జరిగితే గందరగోళం ఉండేది కాదు. ప్రభుత్వాలు కూడా తమ పనులను సజావుగా చేసుకునే వీలు కలుగుతుంది. ఎన్నికల కోడ్‌తో కేబినేట్ భేటీ కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్యం చూశాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ మార్చి 16న మొదలైంది. ఎన్నికల కమిషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలన్నీ వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ జూన్ 4 వరకూ కొనసాగుతుంది. అంటే అప్పటి వరకు ప్రభుత్వాలు స్వేచ్ఛగా పనిచేయడానికి, నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. దేశంలో 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లున్నారు. అయితే సాధారణ ఎన్నికల పక్రియ రెండున్నర నెలలకు పైగా సాగడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గట్టిదని ప్రచారం చేసుకునేందుకు మాత్రమే పనికి వస్తుంది. మండు వేసవిలో జనం ఓట్లు వేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. అలాగే ఇంత సుదీర్ఘకాలం పాటు ఎన్నికల ప్రక్రియ సాగడం వల్ల కొత్త కార్యక్రమాలు ప్రకటించకుండా, ప్రారంభించకుండా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేర్కొన్న భారత్‌లో ఇంత సుదీర్ఘ ప్రక్రియ అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎన్నికల బందోబస్తుకు వెళ్లే సాయుధ బలగాల తరలింపు, సిబ్బందిని తరలించడం వంటి పనుల కోసం ఏడు దశలకు పైగా పోలింగ్‌తో ఇంతటి సుదీర్ఘ పక్రియను అమలు చేయక తప్పడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం చెబుతోంది. డిజిటల్ యుగంలో కూడా దాదాపు 80 రోజులకు పైగా సాగే ఈ ఎన్నికలతంతు కారణంగా అనేక సమస్యలు వచ్చి పడుతున్నాయి. ఇంతటితో ఇది ఆగిపోవడం లేదు. మళ్లీ మళ్లీ అనేకానేక ఎన్నికలు వస్తూనే ఉంటాయి. అమెరికా రాజ్యాంగం ప్రకారం ప్రతి లీప్ సంవత్సరం నవంబర్ మాసంలో మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున అక్కడి అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా సజావుగా ఈ ప్రక్రియ పద్దతి ప్రకారం సాగుతోంది. అలాంటి పద్దతినే మనం అవలంబించాలి. వరుసగా ఎన్నికలను నిరోధించి దేశవ్యాప్తం ప్రతి ఐదేళ్లకు ఓ మారు ఎన్నికలు జరిగేలా ఓ రోజును నిర్ణయించాలి. అందుకు లనుగుణంగా చట్టం చేయాలి. దానిని తూచ తప్పకుండా పాటించచేలా విధాన రూపకల్పన జరగాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలోపటిష్టమైన పద్ధతికి, కొన్ని విలువలకు ఇవి అడ్డం పడుతున్నాయి. ఎన్నికల ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ అయిన ఓట్ల లెక్కింపు పోలింగ్ రోజున ఆ పక్రియ ముగిసిన వెంటనే అమెరికాలో మొదలవుతుంది. అమెరికాలోనే కాదు, అనేక ఐరోపా, ఆసియా దేశాల్లో కూడా ఇదే పద్ధతిని పార్లమెంటు, అధ్యక్ష ఎన్నికల్లో పాటిస్తున్నారు. మనకేమో మొదటి దశ పోలింగ్ ముగిసిన 45 రోజులకు ఫలితాలు వెలువడతాయి. ఇదంతా ఎందుకంటే మనమంతా కేవలం ఎన్నికలకే పరిమితం కారాదని గుర్తించాలి. ఇదంతా కేవలం రాజకీయ పార్టీలు వారికి అనుగుణంగా మార్చుకున్న ప్రక్రియగా గుర్తించాలి. ఇలాంటి ప్రక్రి వల్ల కలుగుతున్న నష్టాలను చర్చించాలి.ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మున్ముందు స్థానిక ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇలా వరుస ఎన్నికలతో ఖజానాపై భారం పడనుంది. ఇదంతా ప్రజలు కట్టిన డబ్బుల నుంచే వసూలు చేస్తారని తెలుసు. అలాగే రెండుచోట్లా పోటీచేయడం..ఓ చోట రాజీనామా చేయడం అవసరమా అన్నది కూడా ఆలోచన చేయాలి. ఎమ్మెల్సీగా గెలిచిన వారు ఎమ్మెల్యేకో, ఎంపికో పోటీ చేయడం, ఉన్న పదవికి రాజీనామా చేయడం, అక్కడ మళ్లీ ఎన్నిక నిర్వహించడం, దానికి మళ్లీ డబ్బులు తగలెయ్యడం కూడా అవసరమా అన్నది కూడా చర్చించాలి. కెసిఆర్ మరోమారు అధికారం నిలుపుకోవడానికి ఆరు నెలల ముందే అసెంబ్లీని రద్దు చేశారు. దీంతో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు వేర్వేరుగా ఎన్నికలు జరపాల్సి వచ్చింది. కేవలం కెసిఆర్ స్వార్థం కోసం తెలంగాణ ప్రజలు రెండుసార్లు ఓటేయాల్సి వచ్చింది. రెండుసార్లు ఖర్చులు భరించాల్సి వచ్చింది. ఇలా చేయాల్సి వచ్చినప్పుడు ఖర్చును ఎవరు భరించాలి అన్నది కూడా చర్చించాలి. జనగామ ఎమ్మెల్యే పదవి కోసం పల్లా రాజేశ్వర రెడ్డి ఎమ్మెల్సీగా రాజీనామా చేశారు. ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఖర్చును ప్రజలు ఎందుకు భరించాలో చర్చించాలి. రెండుచోట్ల పోటీ చేయడం, రాజీనామాలు చేయడం, వంటివన్నీ రాజకీయ నాయకుల ఖాతాలో వేయాలి. వారే ఖర్చులను భరించేలా చట్టం చేయాలి. అప్పుడే ఇలాంటి విపరీత పరిణామాలు సాగవు. రాహుల్ గాంధీ ఇప్పుడు రెండుచోట్లా పోటీ చేస్తున్నారు. అంతకు ముందు మోడీ, కెసిఆర్ కూడా రెండుచోట్లా పోటీ చేశారు. ఇవన్నీ ప్రజలపై భారం మోపేవే. ఇలాంటి దౌర్భాగ్యాలను అరికట్టాలి. ఇవన్నీ చూశాక అయినా జమిలి ఎన్నికలు ఎందుకో ఇప్పుడు చర్చించాలి. ఇలాంటి అనేకానేకంగా వచ్చిన సందర్భాలను చర్చించాలి. అప్పుడే మనకు రాజకీయ నాయకుల స్వార్థం కోసం ఎన్నిమార్లయినా ఎన్నికలకు వెళ్లాలన్న కుట్రలు ఛేదించాలి. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణకు పట్టుబట్టాలి. అప్పుడే మన ఖజానాపై వేలకోట్ల భారం తప్పుతుంది.


# సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియ అభివృద్ధికి ఆటంకం

న్యూఢిల్లీ,భారత పార్లమెంటు ఎన్నికల కథ మార్చి 16న మొదలైంది. భారత ఎన్నికల కమీషన్ 18వ లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ 70 రోజుల కిందట ప్రకటించగా శనివారం ఆరో దశ పోలింగ్ ముగిసింది. చివరి ఏడో దశ పోలింగ్ జూన్ 1న ముగిస్తే రెండు రోజుల తర్వాత 4వ తేదీ ఉదయం ఓట్ల లెక్కింపు మొదలై దాదాపు అదే రోజు ఫలితాలు వెలువడతాయి. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి అమల్లోకి ఎన్నికల కోడ్ జూన్ 4 వరకు కొనసాగుతుంది. 142 కోట్లకు పైగా జనాభా ఉంటే, 97 కోట్ల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. అయితే సాధారణ ఎన్నికల ప్రక్రియ రెండున్నర నెలలకు పైగా సాగడం భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎలాంటి వింత మార్గంలో పయనిస్తున్నదో సూచిస్తోంది. మండు వేసవిలో జనం ఓట్లు వేయడం ఒక ఎత్తయితే, ఇంత సుదీర్ఘకాలం పాటు కొత్త కార్యక్రమాలు ప్రకటించకుండా, ప్రారంభించకుండా ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం ఇబ్బందికరమైన అంశమే.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపు ఇండియాలో ఎన్నికల బందోబస్తుకు వెళ్లే సాధ బలగాల తరలింపు కోసమే ఆరులకు పైగా పోలింగ్‌తో ఇంతటి సుదీర్ఘ ప్రక్రియను అమలు చేయక తప్పడం లేదని కేంద్ర ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. సమాచార క్షణాల్లో ఖండాలు దాటి ప్రసరించే డిజిటల్ యుగంలో కూడా దాదాపు 80 రోజులకు పైగా సాగే ఈ ఎన్నికల యజ్ఞం హేతుబద్ధంగా లేదనే బలమైన వాదన నేడు వినిపిస్తోంది. ఇండియా తర్వాత ఎక్కువ మంది ఓటర్లున్న అమెరికాను ప్రపంచంలో అతిగొప్ప ప్రజాతంత్ర రాజ్యంగా పిలుస్తారు. 18వ శతాబ్దం చివరలో స్వాతంత్ర్యం సంపాదించుకున్న అమెరికాలో 1789 నుంచి ఆచరణలోకి వచ్చిన రాజ్యాంగం స్వల్ప మార్పులతో ఇప్పటికీ అమలులో ఉన్న మాట నిజమే. అయితే మారుతున్న కాలానికి, రూపుదిద్దుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలో, శిక్షణలో గణనీయ మార్పులు వచ్చాయి.అమెరికా రాజ్యాంగం ప్రకారం ప్రతి లీప్ సంవత్సరం నవంబర్ మాసంలో మొదటి సోమవారం తర్వాత వచ్చే మంగళవారం రోజున అక్కడి అధ్యక్ష ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఇలాంటి కొన్ని పద్ధతులు మనకు వినడానికి వింతగా కనిపించని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నటికీ మారడానికి కొన్ని విలువలకు ఇవి అడ్డం పడుతున్నాయి. ఎన్నికల ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ అయిన ఓట్ల లెక్కింపు పోలింగ్ రోజున ఆ ప్రక్రియ ముగిసిన వెంటనే అమెరికాలో మొదలవుతుంది. అమెరికాలోనే కాదు, అనేక ఐరోపా, ఆసియా దేశాల్లో కూడా ఇదే పద్ధతిని పార్లమెంటు, అధ్యక్ష ఎన్నికల్లో పాటిస్తున్నారు. మనకేమో మొదటి దశ పోలింగ్ ముగిసిన 45 రోజులకు ఫలితాలు వెలువడతాయి.బీజేపీకి సొంతంగా మెజారిటీ వస్తుందా? రాదా? అనేదే ఎడతెగని చర్చనీయాంశం!: జాతీయ ప్రధాన స్రవంతి న్యూస్ టెలివిజన్ ??చానళ్ల నుంచి ప్రాంతీయ వార్తా చానళ్ల వరకూ, ఇంకా వందలాది యూట్యూబ్ చానళ్ల వరకూ మూడో దశ పోలింగ్ పూర్తికాక ఎన్నికల ముందునుంచే పార్లమెంటు ఫలితాలపై చర్చోపచర్చలు, అంచనాలు, విశ్లేషణలతో ప్రజలకు వినోదం పండిస్తున్నాయి. మొన్న మార్చిలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే ఇప్పుడు స్థానిక సొంత మెజారిటీతో ఎన్డీయే ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న బీజేపీ వరుసగా మూడోసారి కూడా సాధారణ మెజారిటీకి అవసరమైన 272 స్థానాలు (మొత్తం 543లో) దక్కించుకుంటారా? సొంత మెజారిటీ రాకుంటే తన కూటమిలో జతైన జేడీయూ, జేడీఎస్, ఎల్జేపీ, ఎన్సీపీ, శివసేన చీలికవర్గాల మద్దతుతో బీజేపీ ప్రధాని మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయక తప్పదా? అనే విషయంపైనే వివిధ టీవీ చానళ్ల సంపాదకుల చర్చల మీద చర్చలు జరిపి ఎన్నికల నిపుణులతో అంచనాలను చెప్పడం కొత్త ట్రెండ్‌గా మారిపోయింది. 2004, 2009 ఎన్నికల్లో వరుసగా మెజారిటీ సీట్లు సాధించిన యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) పదేండ్లు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీకి ఆ ఎన్నికల్లో వరుసగా 145, 206 లోక్‌సభ స్థానాలు వచ్చాయి. అనూహ్యరీతిలో బీజేపీ 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో సాధారణ మెజారిటీకి అవసరమైన సీట్ల కంటే కాస్త




ఎక్కువ (282, 303 స్థానాలు) సంపాదించడంతో దేశంలో కొత్త ధోరణికి తెర తీసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం 1984 డిసెంబర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 415 సీట్లతో భారీ మెజారిటీ నిలుపుదల.ఆ తర్వాత వరుసగా 1989, 1991, 1996, 1989, 1999, 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌గా 272 స్థానాలు రాలేదు. కిందటి రెండు లోక్‌సభ ఎన్నికల్లో త్రిశంకు లోక్‌సభకు అవకాశం లేకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఈసారి హంగ్ తప్పదా? బీజేపీ చచ్చిచెడీ సింపుల్ మెజారిటీ సాధిస్తుందా? అనేదే మీడియాలో, బయట ఆసక్తికర అంశాలుగా మారాయి. ఎలక్షన్ కన్సల్టింగ్ సంస్థ ఐపాక్ మాజీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 లేదా 370కి మించి సీట్లు రావడం అసాధ్యమంటూనే సాధారణ మెజారిటీ ఈ పార్టీ ఖాయంగా సాధిస్తుందని ఎన్నో మాసాలుగా జోస్యం చెబుతున్నారు.కాంగ్రెస్ పార్టీకి 70 సీట్లు సాధ్యమేనా? లేక పదేళ్ల తర్వాత 'సెంచరీ' చేస్తుందా?: బీజేపీ సాధించే పార్లమెంటు సీట్లపై చెప్పినవిధంగా అంచనాలు వేస్తుంటే, ప్రధాన ప్రతిపక్ష హెూదా కింద రెండు ఎన్నికల్లో దక్కించుకోలేని జాతీయపక్షం 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికల స్కోరు'పై మరో రకమైన అంచనాలు సాగుతున్నాయి. 2019 పార్లమెంటు ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న రోజున జాతీయ టీవీ చానళ్లలో మాట్లాడిన పూర్వ ఎన్నికల విశ్లేషకుడు, స్వరాజ్ ఇండియా నేత యోగేంద్ర యాదవ్ 'వరుసగా రెండోసారి కనీసం వంద సీట్లు కూడా దక్కించుకోలేక చతికలపడిన కాంగ్రెస్' ఇక చచ్చిపోవాలి. అది నిక్కుతూ నీలుగుతూ బతికుంటే దేశంలో బీజేపీకి సరైన రాజకీయ ప్రత్యామ్నాయం రాకుండా అది అడ్డుపడుతూనే ఉంటుంది' అని వ్యాఖ్యానించి సంచలనం సృష్టించారు. అయితే మరి ఏ కారణం చేతనోగాని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభించినప్పటి నుంచి ఈ పార్టీ ఆధ్వర్యంలో సాగుతున్న 'ఇండియా కూటమి' శ్రేయోభిలాషిగా యోగేంద్ర మారారు.ఆయన పార్లమెంటు ప్రస్తుత ఎన్నికలపై శుక్రవారం ఒక జాతీయ ఛానల్ చర్చలో పాల్గొంటూ 'తన తుది అంచనా ఫలితాల'ను ఏర్పాటు చేశారు. బీజేపీకి కింద రెండు ఎన్నికల్లో వచ్చిన విధంగా సొంతంగా మెజారిటీ 2024లో రాదని, అయితే తన ఎన్డీయే మిత్రపక్షాలకు వచ్చిన సీట్లతో బీజేపీకి వచ్చిన స్థానాలను కలిపితే సాధారణ మెజారిటీకి అవసరమైన బలం సమకూరుతుందని యోగేంద్ర అంచనా వేశారు. అలాగే, ఎవరూ జోస్యం చెప్పడానికి సాహసం చేయని రీతిలో ఆయన ఈసారి కాంగ్రెస్ పార్టీకి 85 నుంచి వంద సీట్లు వస్తాయని, 'ఇండియా' కూటమి పార్టీలకు వచ్చే సీట్లు కేంద్రం సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఏ మాత్రం సరిపోవని కూడా అంచనా వేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా 'సెంచరీ' చేసే అవకాశం లేదని, ఈ పార్టీ అగ్రనేత అసలు లక్ష్యం 52 నుంచి 70 సీట్లకు పెంచుకోవడమేనని అనేక మంది రాజకీయ పండితులు సాధికారికంగా చెబుతున్నారు. దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ జాతీయ ఎన్నికల ప్రక్రియ కారణంగా అనేక మంది ఎన్నికల నిపుణులు, విశ్లేషకులు తగిన సంఖ్యా వివరాల ఆసరానే తమ అంచనాలు ప్రచారంలో పెట్టుకోవడానికి అవకాశం వచ్చింది.

# హిందీ రాష్ట్రాల్లో ఎదురు దెబ్బలే !




లక్నో/పాట్నా : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చివరి విడతగా బీహార్‌లో జూన్ 1వ తేదీన ఎనిమిది స్థానాల్లో పోలింగ్ జరుగుతుంది. అటు ప్రధాని నరేంద్ర మోడీ, ఇటు ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న ఓటర్లను ఆకట్టుకునేందుకు తుది ప్రయత్నాలు చేస్తున్నారు. బిజెపి నేతలు ఏర్పాటు చేసిన బస్సులు, ఇతర వాహనాల్లో ప్రజలు మోడీ సభలకు వస్తుంటే తేజస్వి సభలకు మాత్రం కాలినడకన, సైకిళ్లపై చేరుకుంటున్నారు.టీ పేరుతో 2014 ఎన్నికల్లో, సర్జికల్ స్ట్రయిక్ పేరుతో 2019లో మోడీ ఓట్లు దండుకున్నారని తేజస్వి సభకు హాజరైన ఓ యువకుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇప్పుడు రామమందిరం పేరుతో ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డాడు. ధర్మం (మతం) పేరుతో రాజకీయం చేసిన వ్యక్తి అధర్మానికి కారణమైన ధ్వజమెత్తాడు. 'తాను పేద కుటుంబం నుండి వచ్చానని, పేదల కోసం పని చేస్తానని మోడీ చెబుతారు. ఆయన మనలను వెర్రివాళ్లను చేస్తున్నారు' అని విమర్శించాడు. ఆ యువకుని ఆగ్రహం బీహార్ ప్రజల్లో మోడీ పట్ల పెల్లుబుకుతున్న వ్యతిరేకతను ప్రతిబింబిస్తోంది.

### మాటలు నమ్మి ఓటేశారు

2014 ఎన్నికల్లో 'అచ్ఛేదిన్' హామీతో మోడీ అధికారంలోకి వచ్చారు. అది కేవలం హామీ మాత్రమే కాదు. ఆయనే అందుకు గ్యారంటీ ఇచ్చారు. వెనుకబడిన కులంలో జన్మించి, ఓ రాష్ట్రానికి సమర్థుడైన ముఖ్యమంత్రిగా ఎదిగారంటూ మోడీకి అనుకూలంగా అప్పుడు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అవినీతి రక్కసి నుండి దేశాన్ని కాపాడేందుకే ఆయన జాతీయంగా ప్రవేశించారని గొప్పగా చెప్పారు. ఈ మాటలు నమ్మిన హిందీ రాష్ట్రాల్లోని వెనుకబడిన తరగతుల ప్రజలు పెద్ద సంఖ్యలో బిజెపికి ఓటేశారు. ముఖ్యంగా మౌర్య కులస్తులు పార్టీకి బాసటగా నిలిచారు. సంప్రదాయబద్ధంగా అగ్రకులాల ఓట్లు కూడా ఆ పార్టీ ఖాతాలోనే పడ్డాయి. ఫలితంగా ఉత్తర ప్రదేశ్‌లోని మొత్తం 80 లోక్‌సభ స్థానాల్లో బిజెపికి ఏకంగా 71 సీట్లు వచ్చాయి. బీహార్‌లో 40 స్థానాలుండగా, 31 స్థానాలు కమలానికే దక్కాయి.

### ఉత్తరప్రదేశ్‌లో...

తర్వాతి కాలంలో బిజెపి ఉత్తరప్రదేశ్‌లో యాదవేతర వర్గాలను, దళితులైన జాతవేతర వర్గాలను మచ్చిక చేసుకొని ఆయా నాయకులకు మరింత అభివృద్ధిని కల్పించింది. బలమైన సామాజిక కూటమిని ఏర్పాటు చేసింది. ఫలితంగా యాదవులపై ఆధారపడిన సమాజ్‌వాదీ పార్టీ, దళితులపై ఆధారపడిన బిఎస్‌పి బాగా దెబ్బతిన్నాయి. బీహార్‌లో మాత్రం గట్టి ప్రతిఘటన ఎదురైంది. దీనితో నితీష్ కుమార్' ని ఐక్య జనతాదళ్, ఇతర చిన్న చిన్న పార్టీలతో జట్టు కట్టింది. వెనుకబడిన తరగతులు, దళితుల్లో బలాన్ని పెంచుకుంది.కుల రాజకీయాలకు తోడు గ్రామీణ కుటుంబాలకు నగదు బదిలీ పథకాలు రావడంతో అవి కూడా బిజెపిని సమర్ధించాయి. ఇళ్లు, మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి, వంట గ్యాస్ కొనుగోలు చేయడానికి నగదు బదిలీలు చేశారు. రైతులకు కూడా ఇదే రకంగా సాయం అందించారు. వీటన్నింటికీ ప్రధానమంత్రి యోజన లేదా ప్రధానమంత్రి పథకాలు అనే పేరు పెట్టారు. కోవిడ్ సమయంలో నెలవారీ ఆహార రేషన్‌ను కేంద్రం రెట్టింపు చేసింది. దీనికి కూడా ప్రధానమంత్రి పథకం పేరు పెట్టింది. నిజానికి మోడీ ప్రభుత్వ పాలనలో సంక్షేమంపై పెట్టిన ఖర్చు తక్కువ. అయితే వ్యక్తిగత ప్రచారం, మీడియా సహకారం కారణంగా గ్రామీణ పేదలు ఆయనను అప్పట్లో నమ్మారు.

### విజయావకాశాలకు విఘాతమే

అయితే ఇదంతా గతం. ఇప్పుడు బిజెపి కోట బీటలు వారింది. దేశంలోనే అత్యంత పేద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్‌లో మోడీపై విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. హిందువుల పేరు చెప్పి రాజకీయాలు చేయడం మినహా మోడీ చేసిందేమిటని ప్రజలు నిలదీస్తున్నారు. 'కాంగ్రెస్ గెలిస్తే మీ ఎడ్లను తీసుకుంటారని మోడీ చెబుతున్నారు. అవన్నీ చెత్త మాటలు. కాంగ్రెస్ 60 ఏండ్లు అధికారంలో ఉంది. ఎవరి ఎడ్లను తీసుకుంది?' అని ఓ రైతు ప్రశ్నించారు. గత దశాబ్ద కాలంగా బిజెపి పక్షాన నిలిచిన దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజల్లో ఇప్పుడు మార్పు కన్పిస్తోంది. ఈ పరిణామాలు బిజెపి విజయావకాశాలకు గండి కొడతాయని విశ్లేషకులు చూస్తున్నారు.

### రగులుతున్న అసంతృప్తి

హిందీ రాష్ట్రాలకు చెందిన వారు ఇప్పుడు ప్రధానంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గురించి మాట్లాడుతున్నారు. 2014లో బిజెపికి ఓటేసిన వారు ఆ తర్వాత ఐదు సంవత్సరాలలో కొంత అసంతృప్తికి గురైనప్పటికీ మరో అవకాశం ఇద్దామన్న ఉద్దేశంతో 2019లో కూడా ఆ పార్టీకి మద్దతు ఇచ్చారు. మోడీ పాలనలో ధనికులు మరింత సంపన్నులు అవుతున్నారని, పేదలు నిరుపేదలు అవుతున్నారని ప్రజలు అన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం కూడా బిజెపికి ఓట్లు రాల్చేలా కన్పించడం లేదు. 'మందిర నిర్మాణంతో ఎవరికి లాభం కలిగింది? బ్రాహ్మణులు, యాచకులు మాత్రమే ప్రయోజనం పొందారు' అని ఓ వ్యక్తి చెప్పాడు. దేశంలో రాజపుత్రులు, భూమిహారీలు, బనియాలు, పండిట్లు... ఈ నాలుగు కులాల వారు మాత్రమే బాగుపడ్డారని వెనుకబడిన వర్గాలకు చెందిన ఓ వ్యక్తి వాపోయాడు. 'మా కులంలో వంద మంది ఉంటే ఒకరో ఇద్దరో మాత్రమే ఉన్నత స్థానానికి ఎదిగారు. మిగిలిన వారి పరిస్థితి అలాగే ఉంది' అని తెలిపాడు.

# దక్షప్రజాపతితోనే సృష్టి మొదలయ్యిందా ?

తిరుమల,మత్స్య పురాణం ప్రకారం బ్రహ్మ దేవుడు మానసపుత్రుడు దక్ష ప్రజాపతి. దక్షప్రజాపతి బ్రహ్మదేవుని కుడి బొటనవేలు నుంచి ఉద్భవించాడు. అయితే కల్పాంతరంలో అతను ప్రచేత కొడుకు అయ్యాడు. అందుకే విశ్వసృష్టికి సంబంధించిన పనికి కూడా అతను బాధ్యత వహించాడు. దక్షుడు త్రిమూర్తులలో స్తితికారకు డైన.. దేవతలకు ఆరాధ్యదైవమైన శ్రీ మహావిష్ణువు గొప్ప భక్తుడు. దక్ష ప్రజాపతికి మొత్తం 84 మంది కుమార్తెలు. మత్స్య పురాణంలోని ఐదవ అధ్యాయంలో ఈ అమ్మాయిలందరి పుట్టుక వివరాలు ఉన్నాయి. దక్ష ప్రజాపతి స్వయంభువ మనువు కుమార్తెలైన ప్రసూతి, వీరని వివాహం చేసుకున్నాడు. శ్రీమద్ భగవత్ మహాపురాణం ప్రకారం మొదటి జన్మలో దక్షుడు బ్రహ్మ కుమారుడు. రెండవ జన్మలో వైవస్వత మన్వంతరంలో ప్రాచీనబర్హి కుమారుడైన ప్రచేతావుకి దక్ష ప్రజాపతి జన్మించాడు. అతను మహారాజ వీరన్ కుమార్తె అసిక్నిని వివాహం చేసుకున్నాడు. దక్షుడు మొత్తానికి 30,000 కుమారులకు జన్మనిచ్చారు. మత్స్య పురాణం ప్రకారం మొత్తం 84 మంది కుమార్తెలు ఉన్నారు. వారిలో ప్రసూతికి 24 మంది కుమార్తెలు, వీరానికి 60 మంది కుమార్తెలు ఉన్నారు.దక్ష ప్రజాపతి కంటే ముందు, సంకల్పం, దర్శనం స్పర్శ ద్వారా మాత్రమే సృష్టి ఉద్భవించింది. దక్ష ప్రజాపతి నుంచి సృష్టి పురుషుడు, స్త్రీ కలయికచే నిర్వహించబడడం మొదలైంది. బ్రహ్మ దేవుడు దక్ష ప్రజాపతిని కర్తలను సృష్టించమని ఆదేశించాడు. సంకల్ప దర్శనం, స్పర్శ ద్వారం, దేవతలు, ఋషులు, పాముల సృష్టి కారణంగా జీవుల ప్రపంచం విస్తరించిన సమయంలో పురాణాల ప్రకారం దక్షుడు పాంచజని గర్భం నుంచి వెయ్యి మంది కుమారులకు జన్మనిచ్చాడు. వీరిని హర్యశ్వులు అని పిలుస్తారు. ఈ కుమారులను ప్రతిచోటా ప్రయాణించి, భూమి విస్తీర్ణాన్ని అర్థం చేసుకుని.. మీ సోదరులను కనుగొని, ఆపై తిరిగి వచ్చి విశ్వాన్ని సృష్టించాలని నారదుడు హర్యశ్వులందరికీ చెప్పాడు. నారదుడి ఆజ్ఞ మేరకు అందరూ వివిధ మార్గాల్లో వెళ్లారు కానీ ఎవరూ తిరిగి రాలేదు. దీంతో దుఃఖంలో ఉన్న దక్షుడిని బ్రహ్మ ఓదార్చాడు మళ్లీ దక్షుడు, అసిక్ని మళ్లీ మరో వెయ్యి మంది కుమారులను జన్మ నిచ్చారు. ఆ తర్వాత భూమి విస్తీర్ణం చూసి రమ్మంటే వారు కూడా తిరిగి రాలేదు. జననానికి మూలం దక్ష ప్రజాపతి ద్వారా పుట్టిన కుమారులను నాశనం అయిన తరువాత దక్ష ప్రజాపతి విరాణి గర్భం నుండి 60 మంది కుమార్తెలకు జన్మనిచ్చాడు. తన కుమార్తెలను దక్షుడు ధర్మానికి 10, కశ్యపునికి 13, చంద్రుడికి 27, అరిష్టనేమికి 4, కృషాశ్వనికి 2, భృగునందన శుక్రుడికి 2 , మహర్షి అంగీరసకు ఇద్దరు కుమార్తెలను ఇచ్చి వివాహం జరిపించాడు. ఇలా మనవజన్మ పురోగమించిందని అంటున్నారు.

# నకిలీల మయం..

హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుంచి అక్రమార్కుల ఏరివేత విషయంలో దూకుడు పెంచింది. మొన్నటి వరకూ డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపిన సర్కార్.. గత నాలుగైదు రోజులుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రముఖ హోటల్లు మార్కెట్ మాల్స్ పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు చేశారు. పలు హోటళ్లలో కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించారు. ఇప్పుడు తెలంగాణ వైద్య మండలి అధికారులు పలు క్లినిక్స్‌పై దాడి చేశారు. హైదరాబాద్, మేడ్చల్ పరిధిలోని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఐడీపీఎల్, చింతల్, షాపూర్‌నగర్‌లలో నిర్వహించిన తనిఖీల్లో 50 మంది నకిలీ వైద్యులను గుర్తించారు. 8 మంది సభ్యులు వేర్వేరు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తోన్న పలు క్లినిక్స్‌ను సీజ్ చేశారు. కొందరు నకిలీ వైద్యులు ఆరోగ్య కేంద్రాల్లో రోగులను చేర్చుకుని అధికంగా యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు గుర్తించారు. డాక్టర్లుగా చెలామణి అవుతూ వారికి అనుసంధానంగా మెడికల్ షాపులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు అధికారులు. దాదాపు 50 మంది నకిలీ వైద్యులపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసి, ఇద్దరిని జైలుకు పంపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నకిలీ వైద్యులు, క్లినిక్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. తప్పుడు ప్రకటనలతో ఔషధాలు తయారు చేసి ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇస్తోన్న తయారీ సంస్థలపైనా తెలంగాణ ఔషధ నియంత్రణ శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన అధికారులు.. కొన్ని చోట్ల సోదాల్లో నకిలీ ఔషధాలు గుర్తించారు. ప్రజలు ఇలాంటి ఔషధాల పట్ల అలర్ట్‌గా ఉండాలని సూచించారు. నకిలీ మెడిషన్ విక్రయాలపై టోల్‌ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డ్రగ్ కంట్రోల్ అధికారులు సూచించారు.వ: జ్వరం వచ్చిందని వీధి చివర ఉండే క్లీనిక్‌కు వెళుతున్నారా? అయితే తస్మాత్ జాగ్రత్త.. నల్లకోటు వేసుకున్న ప్రతివారు లాయర్లూ కాదు. అలానే తెల్లకోటు వేసుకున్న ప్రతివారు డాక్టరూ కానక్కర్లేదు.. అందుకే మీకు ఇంజెక్షన్ చేసే డాక్టర్ అసలు డాక్టరేనా..? అతను లేదా ఆమె రాసే మందులు నిజంగా మన బాడీకి అవసరమేనా? అన్నది ఆలోచించండి.. లేదంటే ఉన్న రోగం పోతుందో లేదో తెలియదు కానీ.. కొత్త రోగం రావడం మాత్రం గ్యారెంటీగా కనిపిస్తోంది ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. డాక్టర్లు అంటూ బోర్డులు ఉంటాయి. ఆసుపత్రులు వెలుస్తాయి.పక్కనే మెడికల్ షాప్‌లు.. ఆ పక్కనే డయాగ్నొస్టిక్ సెంటర్లు. ఎవరైనా ఇబ్బంది పడుతూ వచ్చారంటే చాలు. ఇక్కడ ఫీజులు.. అక్కడ టెస్టులు.. వెళ్లేప్పుడు మిగిలిన డబ్బులను మెడికల్ షాపుల్లో సమర్పించుకొని వెళ్లడం. ఇదే తంతు జరుగుతోంది. మరి వీటన్నింటికి అనుమతులు ఉంటాయా అంటే ఉండవు. పోనీ రోగం చేయాల్సిన పద్ధతుల్లో నయం చేస్తున్నారా? అంటే అదీ లేదు. అప్పటికప్పుడు నయం కావడానికి హైడోస్ యాంటి బయాటిక్స్ వాడటం. దీంతో అసలుకే మోసం వస్తుందంటున్నారు అసలైన డాక్టర్లు?తెలంగాణ స్టేట్‌వైడ్‌గా సోదాలు జరుపుతున్నారు తెలంగాణ వైద్య మండలి సభ్యులు. ఎలాంటి సర్టిఫికెట్స్ లేకుండా.. ఖీఓఖ ముసుగులో ఆసుపత్రులను నడుపుతున్న వారి భరతం పడుతున్నారు.ఒక్క హైదరాబాద్‌లోని చింతల్, షాపూర్‌నగర్ ప్రాంతాల్లో సోదాలు చేస్తే.. 50 మంది నకిలీ డాక్టర్ల లెక్క తేలింది. ఏ ఇబ్బంది ఉంది అని బాధితులు వచ్చినా.. ఆసుపత్రుల్లో చేర్చుకోవడం.. పెద్ద సంఖ్యలో యాంటీ బయాటిక్స్ ఇవ్వడం. ఇదే సీన్ ప్రతిసారి రిపీట్ అవుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు.. ఇప్పటికే స్టేట్‌వైడ్‌గా సోదాలు మొదలుపెట్టారు. 50 మంది డాక్టర్లపై ఈఎఖీలు కూడా నమోదు చేశారు. ఇప్పటికే కొంత మందిని జైలుకు కూడా పంపారు.రోగులకు చికిత్స చేయాలంటే ఉండాల్సింది. ముందు సరైన అవగాహన.. తగినంత నాలెడ్జ్.. అన్నింటికంటే కావాల్సింది అనుభవం. బట్ చాలామంది నకిలీ డాక్టర్లుగా చెలామణి అవుతున్న వారికి ఇవేవీ ఉండవు. కానీ ట్రీట్‌మెంట్ చేసేస్తారు.. కొన్ని సార్లు ప్రాణాలు కూడా తీస్తారు. నిజానికి రూల్స్ ప్రకారం ఆర్ఎంపీ, పీఎంపీలు.. ఫస్ట్ ఎయిడ్ చేసేందుకు మాత్రమే పరిమితం కావాలి. తమ సెంటర్‌కు ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు మాత్రమే పెట్టుకోవాలి. పసి పిల్లల నుంచి పండు ముసలి వరకు హేవీ డోస్ ఇంజక్షన్లు.. పెయిన్ కిల్లర్స్, యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్ ఇచ్చేస్తున్నారు. వీటి వల్ల ఉన్న రోగం తగ్గకపోగా కొత్తగా ఫిట్స్ రావడం. బీపీ పెరగడం, తగ్గడం, తల

# ఎన్నికల వేడి..

సిమ్లా, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నికల వేడి సెగలు పుట్టిస్తున్నది. లోక్‌సభ ఎన్నికల చివరి విడతలో భాగంగా జూన్ 1న రాష్ట్రంలోని నాలుగు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన ఆరుగురు ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడంతో ఆ స్థానాలకు కూడా ఈ విడతలోనే ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి ఈ ఆరుగురు బీజేపీ టికెట్‌పై పోటీ చేస్తున్నారు. బీఎస్పీ బరిలో, రాష్ట్రంలో ప్రధానంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే పోటీ నెలకొంది. 2014, 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు స్థానాలనూ(సిమ్లా, కంగ్రా, హమీర్‌పూర్, మండి) బీజేపీ కైవసం చేసుకుంది. అయితే ఈసారి కమలం పార్టీకి గెలుపు అంత సులువు కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బీజేపీకి వరద పోటు

హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సొంత రాష్ట్రం. ఈ నేపథ్యంలో ఈసారి కూడా లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఛాన్స్ ఇవ్వకూడదని కోరుతోంది. ఎన్నికల సమయంలో యువతకు లక్ష ఉద్యోగాలు, ఉచిత విద్యుత్తు, మహిళలకు నెలవారీ ఆర్థిక సాయం వంటి హామీలను ప్రభుత్వం చేయలేదని ప్రధాని మోదీ, అమిత్‌షా సహా బీజేపీ నేతలు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేశారు. రామ మందిరం, ఆర్టికల్ 370 రద్దు, యూసీసీ వంటి అంశాలు ఓట్లు రావచ్చుని ఆశలు పెట్టుకున్నది. ప్రధానంగా మోదీ కరిష్మాపైనే బీజేపీ ఆధారపడుతోంది. వరదల సమయంలో కేంద్రం నుంచి సరైన సహకారం అందకపోవడంపై రాష్ట్ర ప్రజల్లో బీజేపీపై అసంతృప్తి నెలకొంది.

కాంగ్రెస్ పట్టు బిగించేనా?

తమ ఒకటిన్నరేండ్ల ప్రభుత్వ పనితీరును చూసి ఓటేయాలని సీఎం సుఖ్‌విందర్ సింగ్ సుఖు ప్రజలను కోరుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, కూల్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తున్నాయని కమలం పార్టీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష చూపుతున్నదని, విపత్తులో ఎలాంటి సాయం చేయలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

ఎన్నికల్లో కీలకంగా పలు అంశాలు

ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి, కనెక్టివిటీ వంటి అంశాలు ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ప్రధానాంశాలుగా. ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు నిర్మాణం, రైలు కనెక్టివిటీ సౌకర్యంతోపాటు వెంబడి పర్యాటక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి విపక్షాలు అధికార బీజేపీని లక్ష్యంగా చేసుకుంటున్నాయి.

ఇప్పటికే స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అంతర్గత పోరుతో సతమతమవుతోంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ పంచన చేరారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో గెలువడంతోపాటు ఉప ఎన్నికల్లోనూ విజయం సాధించడం కాంగ్రెస్‌కు సవాల్‌గా మారింది. అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే గెలువలేకపోతే, అది ప్రతికూల సంకేతాలు పంపే అవకాశం ఉందని హస్తం పార్టీ నేతలు ప్రకటించారు. అసెంబ్లీలో అతిస్వల్ప మెజార్టీతో నెట్టుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎలాంటి అస్థిరత లేకుండా ఎన్నికలు కొనసాగించాలంటే, ఉప జరుగుతున్న స్థానాలను గెలుచుకోవడం కాంగ్రెస్‌కు తప్పనిసరి అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. లేకుంటే భవిష్యత్తులో ఏ పరిణామాలైనా చోటుచేసుకునే అవకాశం లేకపోలేదని, ప్రభుత్వ మనుగడకే ముప్పు రావొచ్చని విశ్లేషిస్తున్నారు. 68 స్థానాలు ఉన్న హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో ఆరుగురు ఎమ్మెల్యే ఫిరాయింపు తర్వాత మెజార్టీ మార్క్ 32గా ఉన్నది. ప్రస్తుతం కాంగ్రెస్‌కు 34 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

# నీరుగారిపోతున్న నినాదాలు!

హైదరాబాద్,ప్రధాని నరేంద్రమోదీ ముస్లింల కోసం విపక్షాలు 'ముజ్రా' డ్యాన్స్ చేస్తాయంటూ వ్యాఖ్యానించడం రాజకీయంగా దుమారాన్ని రేపుతున్నది. ప్రతిపక్ష నేతలు మోదీపై విరుచుకుపడుతున్నారు. తుది దశ పోలింగ్ దగ్గరపడుతున్న కొద్దీ ప్రధానిలో ఆందోళన కనిపిస్తున్నదని, అందుకే మోదీ చవకబారు ఉపన్యాసాలకు సైతం వెనుకాడటం లేదని విమర్శిస్తున్నారు. 'మోదీ గ్యారెంటీ', 'అబ్ కీ బార్ చార్ సౌ పార్' నినాదాలు నీరుకారిపోతున్నాయనేది యోగేంద్ర యాదవ్ సహా అనేకమంది రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట. విపక్ష నేతలపై ప్రధాని తన స్థాయి మరిచి దిగజారి చేస్తున్న విమర్శలపై పౌర సమాజం నుంచి కూడా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమౌతున్నాయి. ఆయన ఢిల్లీ నేతలా కాకుండా గల్లీ లీడర్‌లా ఓట్ల కోసం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రజాస్వామికవాదులు సైతం మండిపడుతున్నారు.

ప్రధాని వ్యాఖ్యలపై విపక్ష నేతల కౌంటర్

మోదీ లాంటి బలమైన నేత నేతృత్వంలోనే దేశం సుభిక్షంగా, భద్రంగా ఉంటుందని బీజేపీ నేతలు వాదనలు చేస్తున్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఏడాదికి ఒకరు ప్రధాని పదవి పంచుకుంటారని, వాళ్లలో సమర్థులు లేరని ప్రధాని చేస్తున్న ప్రచారానికి విపక్ష నేతలు వేస్తున్న కౌంటర్లకు మోదీ మౌనం వహించడం మినహా సమాధానం చెప్పే స్థితిలో లేరు. పీవోకే గురించి మాట్లాడుతున్న ప్రధాని, బీజేపీ నేతలకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఘాటుగానే బదులిచ్చారు. 'నాటి భారత ప్రభుత్వం (కాంగ్రెస్ హయాంలో) పాకిస్థాన్‌తో పోరాడి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చిపెట్టింది. భారత్ భూభాగాలను చైనా ఆక్రమించింది. ఇక్కడ రోడ్లు, ఇళ్ల నిర్మాణాలను చేపట్టింది. అయినా.. దీనిపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఇప్పుడు మీ 56 ఇంచుల ఛాతీ ఎక్కడ ఉన్నది?' అని ఖర్గే ప్రశ్నించారు. మోదీ 'ముజ్రా' వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ఉపయోగించదగిన భాషేనా ఇది? అని ప్రశ్నించారు. 'చైనా మన భూభాగాన్ని సుమారు 2 వేల చదరపు కిలోమీటర్ల మేర ఆక్రమించింది. కానీ ఆ విషయంలో మోదీ ఏమీ చేయలేదు. నేనొక ప్రశ్న అడగాలనుకుంటున్నాను. ఆక్రమణల అంశంలో స్పందించకుండా ఆయనేమైనా డిస్కో డ్యాన్స్ చేస్తున్నారా?' అంటూ ఎద్దేవా చేశారు. ఎస్పీ అధినేత అఖిలేశ్‌యాదవ్ స్పందిస్తూ.. ఆత్మవిశ్వాసం కోల్పోయినప్పుడే ప్రసంగాలు తడబడుతాయని అన్నారు.

అసహనంతోనే మోదీ అలాంటి వ్యాఖ్యలు!

పనిచేయకుండా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నినాదాలు, భావోద్వేగ ప్రచారాలతోనే నెట్టుకురావొచ్చని బీజేపీ జాతీయ నేతల ఆలోచన. వాట్సాప్‌లో అబద్ధాలు ప్రచారం చేయండంటూ సాక్షాత్తూ అమిత్‌షానే తమ పార్టీ శ్రేణులకు గతంలో పిలుపునిచ్చారు. 2014లో అచ్చే దిన్, 2019లో మోదీ ఉంటేనే సాధ్యం (మోదీ హైతో ముమ్కిన్ హై) నినాదాలతో నెట్టుకొచ్చామని ఆ పార్టీ నేతల భావన. అయితే 2014లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో అవినీతి ఆరోపణలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలను బీజేపీ నాడు ప్రచారాస్త్రాలుగా ఎంచుకున్నది. ప్రజలు కూడా ఆదరించి సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఒకే పార్టీకి సంపూర్ణ మెజారిటీ కట్టబెట్టారు. దేశంలో జరిగిన ఉగ్రవాదుల దాడులు, కేంద్రం చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్, దేశ భద్రత అనే అంశంతో పాటు మోదీ నినదించిన నేను కాపాలాదారు 'మై బీ చౌకీదార్' అన్నవి జనంలోకి వెళ్లాయి. 2014, 2019లలో బీజేపీ నినాదాలను ఆ పార్టీ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాయి. వాటిని ట్రెండింగ్ గా మార్చాయి. 2014 నుంచి 2019 మధ్య కాలంలో వివిధ రాష్ట్రాల్లో బీజేపీ చాలా రాష్ట్రాల్లో ఓడిపోయినా లోక్‌సభ ఎన్నిలకు వచ్చేసరికి ఆయన నాయకత్వానికే ప్రజలు గంపగుత్తగా ఓట్లు వేసే పరిస్థితి (అబద్ధాలనైనా ప్రచారం

# మోదీ ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశాలేంటి?

న్యూఢిల్లీ : మరొక్క దశ పోలింగ్ మాత్రమే మిగిలి ఉన్నది. ఏడు దశల లోక్‌సభ ఎన్నికల సమరాంగణం ముగింపునకు వస్తున్నది. జూన్ 1వ తేదీన జరిగే ఆఖరి దశ పోలింగ్ అనంతరం ఎగ్జిట్‌పోల్స్ వెల్లువెత్తనున్నాయి. లక్షల మంది ఓటర్లలో కొన్ని వేల నమూనాలు మాత్రమే సేకరించిన రూపొందించే ఎగ్జిట్‌పోల్స్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రజాస్పందన స్పష్టంగా తెలిసిపోయిన సందర్భాలు మినహా మిగిలిన సమయాల్లో ఎగ్జిట్‌పోల్స్ బోల్తా కొట్టిన ఉదంతాలు కొత్తేమీ కాదు. ఇదిలా పక్కనపెడితే.. జూన్ 4న నిర్వహించే ఫలితాలు.. అంతిమంగా ప్రజా తీర్పును ప్రకటిస్తాయి. మోదీ మూడోసారి ప్రధాని అవుతారా? లేదా? బీజేపీ ఊదరగొడుతూ వచ్చిన చార్ సౌ పార్ నిజమవుతుందా? లేదా? బీజేపీ సాధారణ మెజార్టీ సాధిస్తుందా? లేక పలువురు విశ్లేషకులు చెబుతున్నట్టు ఎన్డీయే సైతం మెజార్టీకి దూరంగానే ఉండిపోతుందా? 20 ఏళ్ల క్రితం చరిత్రను పునరావృతం చేస్తూ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తుందా? అనేది తేలిపోతుంది. 543 స్థానాలు ఉన్న లోక్‌సభలో 272 స్థానాలు గెలిచిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఆ ఫలితాల కోసం అంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. స్థూలంగా బీజేపీకి కనిష్ఠంగా 210 నుంచి గరిష్ఠంగా 310 సీట్లు వచ్చే అవకాశం ఉన్నదనే చర్చలు ఉన్నాయి. అయితే.. ఈ పరిస్థితి నుంచి రాజకీయ విశ్లేషకులు మూడు రకాల పరిస్థితులను అంచనా వేస్తున్నారు.

కొనసాగనున్న నిరంకుశత్వం!

సాధారణ మెజార్టీ దాటి.. 272 నుంచి 310 సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం. కొంతమంది రాజకీయ విశ్లేషకులు 2019 నాటి ఫలితాలనే బీజేపీ తిరిగి సాధించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఆ పార్టీకి 303 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు. వాటిలో 30 తగ్గినా.. బీజేపీ సాధారణ మెజార్టీ కలిగి ఉంటుందని, దాంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఇబ్బందులు ఏమీ ఉండబోవని, సహజంగానే మోదీ తాను ఈ దేశాన్ని గొప్ప స్థితికి ఎలా తీసుకొచ్చిందీ ఉపన్యాసాలు దంచుతారని ఒక రాజకీయ విశ్లేషకుడు చెప్పారు. బీజేపీకి గణనీయంగా తగ్గిపోయిన సీట్ల సంఖ్యకు మసిపూసి మాసి మారేడుకాయ చేసి.. ఆహా ఓహో అంటూ భజనలు ప్రారంభిస్తాయని అన్నారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత 2014లో ఒక పార్టీ సాధారణ మెజార్టీని సాధించింది. ఆ ఎన్నికల్లో బీజేపీ 31 శాతం ఓట్లతో 282 సీట్లు సాధించింది. వాస్తవానికి 2009 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ 18.8శాతం ఓట్లు పొందింది. అంటే.. తదుపరి ఎన్నికల నాటికి ఆ పార్టీకి 12శాతం ఓట్లు మాత్రమే పెరిగాయి. నరేంద్రమోదీ, అమిత్‌షా నాయకత్వంలోని బీజేపీకి ఎన్నికలకు సంబంధించిన సాంకేతిక అంశాలు, వ్యవస్థాగత అంశాలపై పూర్తి పట్టు ఉన్నదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రతిపక్షాల ఐక్యతను ఎలా విచ్ఛిన్నం చేయాలో కూడా వారికి బాగా తెలుసని గత సందర్భాలను ఉదహరిస్తున్నారు. అందుకు నిదర్శనంగా 2014 ఎన్నికలను ప్రస్తావిస్తున్నారు. ఆ ఎన్నికల్లో యూపీలో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీ 20 శాతం ఓట్లు సాధించింది. కానీ.. ఒక్క సీటు కూడా గెలువలేక పోయిందని గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ 37.36 శాతం ఓట్లతో 303 సీట్లు గెలుపొందింది. 2024 ఎన్నికలు వచ్చేసరికి బీజేపీ అబ్ కీ బార్ చార్ సౌ పార్ అని నినాదం ఇచ్చింది. అయితే.. లోక్‌సభ ఎన్నికలు మొదలైన తర్వాతి తొలి మూడు దశల్లో అంత సీన్ లేదని, 300 దాటితే గొప్పేనని క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే.. మొదటి అంచనాలో నిరంకుశవాదం నుంచి మళ్లించడం కష్టంగానే కనిపిస్తున్నదని అంటున్నారు. అదే సమయంలో బీజేపీ నేతలు పెద్ద ఎత్తున చేసిన ప్రచారం నేపథ్యంలో మైనార్టీల పట్ల శత్రుత్వ వైఖరి కూడా పెరిగే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు.

యోగి ఆదిత్యనాథ్‌కు చెక్!

ఇక్కడ బీజేపీ అంతర్గత రాజకీయాలను కూడా పరిశీలించాల్సి ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. మోదీ సర్వశక్తిమంతుడిగా ముందుకు వస్తే.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్థానం సందేహాస్పదంగా ఉంటుందని అంటున్నారు. ఎందుకంటే.. మోదీ కాలపు బీజేపీలో విధేయులైన నాయకుల జాబితాలో యోగి లేరని విశ్లేషకులు చెబుతున్నారు. పైగా.. భవిష్యత్తులో బీజేపీలో అమిత్‌షా తర్వాత ప్రధాని అయ్యేందుకు ఆదిత్యనాథ్‌కే అవకాశాలు ఉంటాయనే అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు మెజార్టీ సీట్లు వచ్చినప్పటికీ.. యూపీలో సీట్ల సంఖ్య తగ్గితే దానికి యోగి బాధ్యత వహించాల్సి రావచ్చని అంటున్నారు. అదే సమయంలో యూపీలో మరోసారి క్లీన్ స్వీప్ చేసినప్పటికీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని.. బీజేపీ అధిష్ఠానం యోగిని తప్పించే అవకాశాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. బొటాబొటీ మెజార్టీ వస్తేనే యోగిని కదిపే పనికి బీజేపీ సాహసించదని అంటున్నారు.




మిత్రుల దయాదాక్షిణ్యాలపై మోదీ ఆధారపడతారా?

బీజేపీకి 240 నుంచి 260 మధ్య సీట్లు వచ్చి, మెజార్టీ కోసం ఎన్డీయేలోని ఇతర భాగస్వామ్య పక్షాల మద్దతుపై ఆధారపడాల్సి వస్తే ఏంటనేది మరో అంశం. ఎన్డీయేకుసైతం తగిన సంఖ్యాబలం రాని పక్షంలో మోదీ మేనేజర్లు ఇప్పటికే కేసులను ఎదుర్కొంటున్న తెలంగాణ, ఏపీలోని పార్టీలపై దృష్టి కేంద్రీకరిస్తారని అంచనా వేస్తున్నారు. ఫలితాలు వెలువడిన మరుక్షణమే బీజేపీ 'ఆపరేషన్ కమల్'ను ప్రారంభిస్తుందనే అంచనాలూ ఉన్నాయి. ఎందుకంటే గతంలో అనేక సందర్భాల్లో ఇతర పార్టీలను బీజేపీ చీల్చిన సందర్భాలను వారు గుర్తు చేస్తున్నారు. రెండో అంచనా ప్రకారం అధికారంలోకి వచ్చే మోదీ ప్రభుత్వం.. సొంతగా సంఖ్యాబలం కలిగి ఉండదు. అదే జరిగితే.. తానే సర్వమని, తన దయపైనే ఇతర పార్టీలు ఆధారపడి ఉంటాయని భావించే మోదీ.. ఇతర పార్టీలపై ఆధారపడి పరిపాలన కొనసాగించాల్సిన మానసిక పరిస్థితిని ఎదుర్కొనడం ఆసక్తికరంగా ఉంటుందని చెబుతున్నారు. గుప్పెడు మంది ఎంపీలు ఉండే ఏక్‌నాథ్ షిండే లేదా నితీశ్‌కుమార్, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లేదా చంద్రబాబు వంటివారి దయాదాక్షిణ్యాలపై మోదీ ఆధారపడాల్సి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. మోదీ లాంటి వ్యక్తిత్వం ఉన్నవారికి ఇది ఇబ్బందికర పరిస్థితే అవుతుందని చెబుతున్నారు. అయితే.. అంతటి పరిస్థితిలో కూడా భాగస్వామ్య పక్షాలను, మద్దతు ఇచ్చిన శక్తులను తమ కనుసన్నల్లో మెదిలేలా చేసుకోగల సత్తా మోదీ, అమిత్‌షాకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

పార్టీపై మళ్లీ ఆరెస్సెస్ ఆధిపత్యం?

బీజేపీకి 210 నుంచి 230 సీట్లు వచ్చి, అయినా ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తే ఏం జరుగుతుందనేది మరో ఆసక్తికర పరిణామం. సహజంగానే ఏకైక పెద్ద పార్టీ కనుక ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీని ఆహ్వానించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న తొలి సంకీర్ణ ప్రభుత్వం వాజపేయి నాయకత్వంలోనిది. 1999 నుంచి 2004 వరకు ఆ ప్రభుత్వం కొనసాగింది. ఆ సమయంలో బీజేపీకి వచ్చిన సీట్లు 182 మాత్రమే. అయితే.. ఆ రోజుల్లో వాజ్‌పేయి ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ప్రభుత్వాన్ని నడిపారని సీనియర్ జర్నలిస్టు ఒకరు చెప్పారు. కానీ.. మోదీకి అటువంటి ఇచ్చిపుచ్చుకునే అలవాటు లేదని ఆయన అన్నారు. ఇక్కడ ఆరెస్సెస్ చర్యలు కూడా కీలకంగా మారుతాయని ఆయన తెలిపారు. వాస్తవానికి మోదీ తన పదేళ్ల పాలనా కాలంలో ఆరెస్సెస్‌ను పక్కకు నెట్టేశారనే అభిప్రాయాలు ఉన్నాయి. కానీ.. ఆరెస్సెస్ మౌనంగానే ఉంటూ వచ్చిందని, అనేక మంది అవినీతిపరులను పార్టీలోకి తీసుకున్నా నోరెత్తే సాహసం చేయలేదని సీనియర్ జర్నలిస్టు గుర్తు చేశారు. మోదీ చరిష్మా పనిచేయని పరిస్థితుల్లో ఆరెస్సెస్ మళ్లీ పార్టీపై ఆధిపత్యం చెలాయిస్తుందని, నాయకత్వ మార్పునకు సిద్ధపడినా ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు. అదే జరిగితే.. ఆరెస్సెస్‌కు అత్యంత విధేయుడిగా పేరున్న నితిన్ గడ్కరీ లేదా రాజ్‌నాథ్‌సింగ్ పేర్లు తెరపైకి రావచ్చని అంచనా వేశారు. నిజానికి పార్టీకి అధ్యక్షులుగా వీరిద్దరినీ గతంలో ఆరెస్సెస్ ప్రతిపాదించింది. ఈ పరిస్థితిలో మహారాష్ట్రలోని బడా పెట్టుబడిదారులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. మోదీ బదులుగా మరో నాయకుడిని ఎంపిక చేసి, ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలను బీజేపీవైపు తిప్పే అవకాశాలు ఉండొచ్చిన ఆయన అంచనా వేశారు. కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడేకంటే.. మోదీ రహిత బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు వారు మొగ్గు చూపుతారని, తద్వారా తమ ప్రయోజనాలు రక్షించేందుకునేందుకు ఆఖరి నిమిషం వరకూ ప్రయత్నిస్తారని ఆయన విశ్లేషించారు. మోదీ తన ఎన్నికల ప్రచారంలో అకస్మాత్తుగా అదానీ, అంబానీలపై దాడి చేసిన విషయాన్ని ఇక్కడ మరువరాదని ఆయన అన్నారు. ఒకవేళ రాజకీయ యవనికపై నుంచి మోదీని తప్పిస్తే.. సంకీర్ణ కూటమి ఏర్పాటులో ఎలాంటి పరిణామాలైనా చోటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ స్వశక్తితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా? లేక సంకీర్ణాలు మళ్లీ మొదలవుతాయా? అది ఏ పార్టీ సారథ్యంలో అనేది తేలాలంటే.. జూన్ 4 వరకూ ఆగక తప్పదు.

# మోడీకి ఓటమి తప్పదు.. ఉత్తరాదిన కూడా వ్యతిరేకతే




తిరుపతి : ప్రధాని నరేంద్ర మోడీకి ప్రస్తుత ఎన్నికల్లో ఓటమి ఖాయమని, ఉత్తరాదిన కూడా ఆయనకి వ్యతిరేక కోణాలు వీస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తిరుపతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 15 రోజులుగా నరేంద్ర మోడీ ప్రచార ఉపన్యాసాలు చూస్తుంటే దేశం ఏమైపోతుందో భయం పట్టుకుందన్నారు. రిజర్వేషన్లు అనేవి మతపరంగా ఉండవని, వెనకబాటుతనం పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లను ఏర్పాటు చేశామని ఈ పరిశీలన బిజెపి నాయకులు గుర్తుపెట్టుకోవాలన్నారు. మత ప్రతిపాదికన రిజర్వేషన్లు తెస్తామంటే హిందూమతానికి కూడా రిజర్వేషన్ ఉండదని తెలియజేశారు. బిజెపికి తప్పదని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కూడా అర్థమయి ఓటమి పాలైంది. ఎండలు మండుతున్న కాలంలో కూడా ఉపాధి హామీ జరిగే ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం శోచనీయమన్నారు. ఉపాధి కూలీలకు కనీస కూలి 400 రూపాయలు, పని చేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ఎత్తేస్తే ఆర్థిక సంక్షోభం తప్పదని. గత నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరు వల్ల పెన్షన్‌దారులకు ఇబ్బందులు తప్పడం లేదని, జూన్ నెలలో పెన్షన్‌దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్ అందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం కృషి చేయాలని, సాకులు చెప్పాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో జరిగిన హింసకు టిడిపి, వైసిపి రెండు పార్టీలే కారణమన్నారు. ఎన్నికల సంఘం మోడీ ఏం చెప్తే అది చేస్తుందని, పోలీసు వ్యవస్థ ప్రభుత్వానికి కీలుబొమ్మల తయారైందని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఎం నాయకులు కందారపు మురళి, అంగేరి పుల్లయ్య ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

ఖమ్మం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలువబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపకల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే దమ్ము ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందే కేసీఆరేనని చెప్పారు.

# రూ.719 కోట్లతో అభివృద్ధి పనులు

హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు గతేడాదిలోనే శంకుస్థాపన జరగ్గా.. మొత్తం రూ.719 కోట్లతో పనులు చేపట్టారు. విమానాశ్రయ తరహాలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భావిస్తోన్న రైల్వే శాఖ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో పునఃనిర్మాణ పనులు చేపట్టనున్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోనే అత్యుత్తమ రైల్వే స్టేషన్‌గా దీన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు. స్టేషన్‌లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడడం సహా.. మల్టీ మోడల్ కనెక్టివిటీతో పాటు ప్రయాణికులు సులభంగా రాకపోకలు జరిపేలా నిర్మాణాలు చేపడుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు మూడేళ్లలో పూర్తి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉండగా.. మరో రెండేళ్ల పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రైల్వే ప్రయాణికులకు అలర్ట్. హైదరాబాద్ నగరంలో పలు రూట్లలో నడిచే ఎంఎంటీఎస్ రైళ్లను రద్దు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు సంబంధించి ఆధునీకరణ, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వంటి పనులతో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో సికింద్రాబాద్ – ఫలక్‌నుమా, మేడ్చల్ – సికింద్రాబాద్, లింగంపల్లి – మేడ్చల్, హైదరాబాద్ – మేడ్చల్ మధ్య సేవలందించే 22 ఎంఎంటీఎస్ సర్వీసులతో పాటు సిద్దిపేట – సికింద్రాబాద్ మధ్య సర్వీసులందించే 4 డెమో రైళ్లను కూడా రద్దు చేస్తున్నట్లు చీఫ్ పీఆర్వో సీహెచ్.రాకేశ్ తెలిపారు. కొన్ని సర్వీసులు ఒక్క రోజు రద్దు చేయగా.. మరికొన్ని రెండు రోజులు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తంగా 26 సర్వీసులు రద్దయ్యాయి. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని అన్నారు. అటు, ప్రయాణికుల సౌలభ్యం దృష్ట్యా హైదరాబాద్ మెట్రో రైలు టైమింగ్స్‌లో స్వల్ప మార్పులు చేశారు. రైలు నడిచే వేళలు పొడిగించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్నందున ఆ దిశగా హెచ్ఎంఆర్ఎల్ (హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్) చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి శుక్రవారం రాత్రి 11.45 గంటల వరకు సర్వీసులు పొడిగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఫేస్ బుక్, ఎక్స్ హ్యాండిల్స్‌లో ప్రకటన చేశారు. ప్రతి శుక్రవారం రాత్రి 11.45 గంటల వరకు, ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటల నుంచే రైళ్లు మొదలవుతాయని ఇటీవల ప్రచారం సాగింది. అయితే, ఆ ప్రచారం నిజం కాదని ఆ దిశగా ట్రయల్ చేస్తున్నట్లు అధికారులు వివరణ ఇచ్చారు. మెట్రో రైళ్లకు ఆ సమయాల్లో ఉన్న ఆదరణ, ప్రయాణికుల రద్దీ, ట్రాక్ నిర్వహణ, కోచ్‌ల మెయింటెనెన్స్ వంటి ఇతర విషయాలను కూడా పరిగణనలో ఉంచుకొని నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

# అకడమిక్ క్యాలెండర్ రెడీ

హైదరాబాద్,వేసవి సెలవులు ముగుస్తున్నాయి. మరో రెండు వారాల్లో స్కూళు తెరచుకోనున్నాయి. జూన్12 నుంచి స్కూళ్లు రీఓపెన్ చేయనున్నట్టు విద్యాశాఖ ప్రకటించింది. ఈ లోపు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. జూన్ 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ 11 రోజుల పాటు కార్యక్రమాన్ని జరపనున్నారు. అంతేకాదు.. 2024?25 అకడమిక్ ఇయర్ క్యాలెండర్‌ను కూడా విద్యాశాఖ రిలీజ్ చేసింది. వచ్చే ఏడాది 229 రోజులు వర్కింగ్ డేస్ నిర్ణయించారు. అక్టోబర్ 2 నుంచి 13 (అక్టోబర్ 2 నుంచి 14 వరకు) రోజుల పాటు దసరా సెలవులు, డిసెంబర్ 23 నుంచి ఐదు రోజుల క్రిస్మస్ సెలవులు, జనవరి 13 నుంచి ఐదు రోజుల సంక్రాంతికి సెలవులు ఫిక్స్ చేశారు. ఇక ప్రతీ రోజూ స్టూడెంట్స్‌తో ఐదు నిమిషాలు యోగా, మెడిటేషన్ నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. దీంతో పాటు.. ప్రతీ నెల మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేయనున్నారు. నెలకు ఒక నో బ్యాగ్ డే చొప్పున ఏడాదికి 10 రోజులు అమలు చేస్తారు. ఇక జనవరి 10 నాటికి టెన్త్ సిలబస్ పూర్తి చేసేలా షెడ్యూల్ రిలీజ్ చేశారు. ఆ తర్వాత విద్యార్థులకు ప్రిపరేషన్, రివిజన్, ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ కండక్ట్ చేస్తారు. మిగిలిన క్లాసులకు ఫిబ్రవరి 28 నాటికి సిలబస్ కంప్లీట్ చేసేలా క్యాలెండర్ రిలీజ్ చేశారు. స్టూడెంట్స్ అటెండెన్స్ పడిపోకుండా టీచర్స్ జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ సూచించింది. ప్రతీ స్కూల్‌లోనూ 90 శాతం మందికిపైగా విద్యార్థులు హాజరు ఉండాలని స్పష్టం చేసింది. తరుచూ స్కూలుకు డుమ్మా కొడుతున్న విద్యార్థులపై స్పెషల్ ఫోకస్ చేయాలని తెలిపింది. అలాంటి విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించింది. ప్రతి రోజూ అరగంట పాటు రీడింగ్ యాక్టివిటీకి టైం ఇవ్వాలని విద్యాశాఖ ఆదేశించింది. స్కూల్ బుక్స్‌తో పాటు స్టోరీ బుక్స్, న్యూస్ పేపర్లు, మ్యాగజైన్లను చదివించాలని క్యాలెండర్‌లో స్పష్టం చేసింది. దీంతో పాటు.. స్టూడెంట్స్‌కి రెగ్యూలర్‌గా హెల్త్ చెకప్లను చేయించాలని అకాడమిక్ క్యాలెండర్‌లో తెలిపారు. ఏటా రెండుసార్లు పిల్లలకు కచ్చితంగా హెల్త్ చెకప్ చేయించాలని ఆదేశించారు.

# పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన

ఆదిలాబాద్, విత్తనాల కోసం రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే ఫర్టిలైజర్ షాపుల మందు క్యూలైన్లలో వేచిఉంటున్నారు. అయినా విత్తనాలు దొరక్కపోవడంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిమాండ్ మేర విత్తనాలు సరఫరా చేయుడం లేదని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాల కొరత రైతులును వేధిస్తుంది. రాశి–2 పత్తి విత్తనాల కోసం రైతులు వారం రోజులుగా పడి గాపులు కాస్తున్నారు. మంగళవారం విత్తనాలు రావడంతో రైతులు విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆదిలాబాద్‌లోని దుకాణాల ముందు క్యూ కట్టారు. రైతులు విత్తనాల కోసం అధిక సంఖ్యలో తరలి రావడంతో పోలీసులు పంపిణీ కేంద్రాలకు చేరుకొని విత్తనాల పంపిణీ పరిశీలిస్తున్నారు. పోలీసు బందోబస్తు మధ్య వ్యాపారులు రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తున్నారు. తమకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం లేదని కేవలం రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారు అంట రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. అన్నదాతలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. కాగా, జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మెట్‌పల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద జీలుగు, జనుము విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. మూడు కేంద్రాల్లో రైతులకు వెయ్యి బస్తాల విత్తనాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మరో 2500 బస్తాల విత్తనాలు అవసరం ఉంటుందని తెలిపారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అడ్డదారులే



హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ళవుతున్నది. పదేళ్ళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిందేమిటి? జరిగిన పరిణామాలేమిటి అన్నది గమనిస్తే..కెసిఆర్‌కు అధికారం కోసం ప్రజలు త్యాగం చేశారు. తన అధికారం కోసం కెసిఆర్ ప్రజలను బలిచేశారని విశ్లేషించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజలు, వారి ఆశలు గల్లంతయ్యాయి. ఓ కుటుంబం స్వార్థం కోసం ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఏర్పడినప్పటి ఉత్సాహం, సంతోషం అన్ని వర్గాలకు ఎన్నో ఆశలు కల్పించింది. అయితే టిఆర్ఎస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కలిమింగిన వెలగపండులా మారి ప్రజలను మోసం చేసింది. చేపల పెంపకం, గొర్రెల పెంపకం వంటి పథకాలతో కులాలవారీగా కులవృత్తుల అభివృద్ధి పేరుతో చేసిన మోసం అంతా ఇంతా కాదు. విద్యావంతులకు ఉపాధి కల్పించలేకపోయారు. పదేళ్ళలో విద్యావంతులు, నిరుద్యోగులు ముప్పై లక్షలు పెరిగారు. నూతన ఉద్యోగాల కల్పనతో కనీసం 5 లక్షల మంది విద్యా వంతులకు ఉపాధి కల్పించడం సాధ్యమే అయినా దానిని పక్కన పెట్టి వారిని మోసం చేశారు. ఉద్యోగం దొరికితే పెళ్లి చేసుకుంటామని లక్షలాది మంది పెళ్లిళ్ళ వాయిదాలు వేసుకున్నారు. భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి కొని ఇస్తామని చెప్పి అలా చెప్పలేదని కెసిఆర్ స్వయంగా బుకాయించారు. మామూలుగా ప్రభుత్వం నడిపినప్పటికీ ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడం జరిగింది. తెలంగాణలోని కోటి కుటుంబాలపై గత పదేళ్ళలో గత ప్రభుత్వం ఆరు లక్షల చొప్పున అప్పు మీద వేసింది. దీనికి కట్టే కిస్తులు, వడ్డీ బిసి, ఎస్సి, ఎస్టి వర్గాలకు కేటాయించిన బడ్జెట్‌కన్నా ఎక్కువైపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగంలోకి రాకుండానే అసలు, వడ్డీలు కట్టవలసి వస్తున్నది. డబుల్ ఇళ్ల పేరుతో దగా చేశారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి గత ప్రభుత్వంలో కొనసాగింది. మంత్రులకు, ఎంఎల్ఎలకు అధికారాలు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా పోయారు. అలా పరిపాలన కుంటుపడింది. సెక్రటేరియేట్‌కు రాని ముఖ్యమంత్రిగా కెసిఆర్ భారత దేశంలోనే పేరు తెచ్చుకున్నారు. అన్నింటికి మించి అధికారం కోసం అడ్డదారులు తొక్కారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యవస్థను దెబ్బతీసారు. అయినా బుద్ది కలగడం లేదు. తప్పులను ఒప్పుకోవడం లేదు. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్రూవర్ గా మారిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్ల పై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా యజమానులను కూడా వదల్లేదని తెలిపారు. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని టా+-గ్గ+ట్ చేసినట్లు ఇదివరకే ప్రణీత్ రావు తెలిపాడు. ఇప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో వివాదాలున్న శంభీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామని తెలిపాడు. తాండూరు ఎమ్మెల్యేతో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు ఉన్న విభేదాలపైనా ఓ కన్నేసి ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైనా నిఘా పెట్టామన్నారు. అప్పటి బీఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు. వారితో పాటు కాంగ్రెస్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యపై నిఘా పెట్టామన్నారు. జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఫాలోవర్ల ఫోన్లపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ పేర్కొన్నాడు. కొందరు మీడియా యజమానుల వాట్సప్, స్నాప్‌చాట్‌లో మాట్లాడిన వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డులను ప్రణీత్‌రావు విశ్లేషించారని రాధాకిషన్‌రావు అంగీకరించారు.కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు అంతే కాకుండా బీఎల్ సంతోష్ ని అరెస్ట్ కనుక చేస్తే తన కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించవచ్చు అని అప్పటి సీఎం కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో కెసిఆర్ సాధించిన విజయాలు ఇవే. ఆయన అధికార దాహానికి ప్రజలు, నేతలు బలయ్యారు. తెలంగాణ ఆగమయ్యింది. అప్పులపప్పుగా మారింది. దీనికి ఆయన మూల్యం చెల్లించుకోవాల్సిందే. చేసిన తప్పులపై శిక్షలు పడేలా ప్రభుత్వ చర్యలు ఉంటేనే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు నమ్ముతారు.

# ఎవరికి ఎన్ని సీట్లు..ఎవరు విజేతలు




న్యూఢిల్లీ,బీజేపీకి సొంతంగా మెజారిటీ వస్తుందా? రాదా? అనే ఎడతెగని చర్చ ఇప్పుడు దేశవ్‌ఆయప్తంగా సాగుతోంది. ఇండియా కూటమిదే అధికారం అని ఆ కూటమి అనుకూల ప్రజలు, నాయకుల, మీడియా ఘోషిస్తోంది. మరోదశ జూన్ 1న ఎన్నిక పూర్తయితే 4న కౌంటింగ్‌తో విజేతలు ఎవరు, పరాజితులు ఎవరన్నది తేలనుంది. ఈ క్రమంలో జాతీయ ప్రధాన స్రవంతి న్యూస్ టెలివిజన్ చానళ్ల నుంచి ప్రాంతీయ వార్తా చానళ్ల వరకూ, ఇంకా వందలాది యూట్యూబ్ చానళ్ల వరకూ అన్నదశల పోలింగ్ పూర్తికాక ముందునుంచే పార్లమెంటు ఎన్నికల ఫలితాలపై చర్చోపచర్చలు, అంచనాలు, విశ్లేషణలు చేస్తున్నాయి. ఇప్పుడు కేంద్రంలో సొంత మెజారిటీతో ఎన్డీయేకు నాయకత్వం వహిస్తున్న బీజేపీ వరుసగా మూడోసారి కూడా సాధారణ మెజారిటీకి అవసరమైన 272 స్థానాలు దక్కించుకుంటుందా అన్న చర్చ మరోవైపు సాగుతోంది. సొంత మెజారిటీ రాకుంటే తన కూటమిలో భాగస్వాములైన జేడీయూ, జేడీఎస్, ఎల్జేపీ, ఎన్సీపీ, శివసేన చీలికవర్గాల మద్దతుతో బీజేపీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేయక తప్పదనే సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ప్రశాంత్ కిశోర్, యోగేంద్ర యాదవ్ లాంటి అంచనాకర్తలు మోడీకి పూర్తి మెజార్టీ వస్తుందని చెబుతున్నారు. వివిధ టీవీ చానళ్లు చర్చల మీద చర్చలు జరిపిస్తూ ఎన్నికల నిపుణులతో అంచనాలను చెప్పించడం ద్వారా ప్రజల మూడ్ ఇదేనంటే ప్రచారం చేసుకుం టున్నాయి. 2004, 2009 ఎన్నికల్లో వరుసగా మెజారిటీ సీట్లు సాధించిన యూపీఏ పదేండ్లు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీకి ఆ ఎన్నికల్లో వచ్చినవి వరుసగా 145, 206 లోక్‌సభ సీట్లే. అనూహ్యరీతిలో బీజేపీ 2014, 2019 పార్లమెంటు ఎన్నికల్లో సాధారణ మెజారిటీకి అవసరమైన సీట్ల కంటే కాస్త ఎక్కువే అంటే 282, 303 స్థానాలు సంపాదించడంతో దేశంలో తిరుగులేని ఆధిపత్యానికి తెరతీసింది. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం 1984 డిసెంబర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ 415 సీట్లతో భారీ మెజారిటీ సాధించింది. ఆ తర్వాత వరుసగా 1989, 1991, 1996, 1989, 1999, 2004, 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఏ జాతీయ పార్టీకి మ్యాజిక్ ఫిగర్‌గా పరిగణించే 272 స్థానాలు రాలేదు. కిందటి రెండు లోక్‌సభ ఎన్నికల్లో త్రిశంకు లోక్‌సభకు అవకాశం లేకుండా ప్రజలు తీర్పు ఇవ్వడంతో ఈసారి హంగ్ తప్పదన్న చర్చను ఇండియా కూటమి నుంచే ప్రారంభించారు. బీజేపీ చచ్చీచెడీ సింపుల్ మెజారిటీ సాధిస్తుందని కొందరు, 180 సీట్లు దాటవని మరికొందరు చెబుతున్నారు.ఇప్పుడు మీడియాలో, బయటా ఇవి ఆసక్తికర అంశాలుగా మారాయి. ఎలక్షన్ కన్సల్టింగ్ సంస్థ ఐపాక్ మాజీ అధినేత ప్రశాంత్ కిశోర్ ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 లేదా 370కి మించి సీట్లు రావడం అసాధ్యమంటూనే సాధారణ మెజారిటీ ఈ పార్టీ ఖాయంగా సాధిస్తుందని జోస్యం చెప్తున్నారు.బీజేపీ సాధించే పార్లమెంటు సీట్లపై ఇలా అంచనాలు సాగుతుంటే, ప్రధాన ప్రతిపక్ష హోదా కిందటి రెండు ఎన్నికల్లో దక్కించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ఇండియా కూటమిదే అధికారమని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. బీజేపీకి కిందటి రెండు ఎన్నికల్లో వచ్చిన విధంగా సొంతంగా మెజారిటీ 2024లో రాదని, అయితే తన ఎన్డీయే మిత్రపక్షాలకు వచ్చిన సీట్లతో బీజేపీకి వచ్చిన స్థానాలను కలిపితే సాధారణ మెజారిటీకి అవసరమైన బలం సమకూరు తుందని యోగేంద్ర అంచనా వేశారు. అలాగే, ఎవరూ జోస్యం చెప్పడానికి సాహసం చేయని రీతిలో ఆయన ఈసారి కాంగ్రెస్ పార్టీకి 85 నుంచి వంద సీట్లు వస్తాయని, 'ఇండియా' కూటమి పార్టీలకు వచ్చే సీట్లు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుకు ఏ మాత్రం సరిపోవని కూడా అంచనా వేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా 'సెంచరీ' చేసే అవకాశం లేదని, ఈ పార్టీ అగ్రనేత అసలు లక్ష్యం తన బలం 52ను 70 సీట్లుకు పెంచుకోవడమేనని అనేక మంది రాజకీయ పండితులు సాధికారికంగా చెప్తున్నారు. ఏదేమైనా, దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ జాతీయ ఎన్నికల పక్రియ కారణంగా అనేక మంది ఎన్నికల నిపుణులు, విశ్లేషకులు తగినన్ని సంఖ్యా వివరాల ఆసరా లేకుండానే తమ అంచనాలు ప్రచారంలో పెట్టుకోవడానికి అవకాశం వచ్చింది. ఇకపోతే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే భారత్‌లో ఆ ప్రజాస్వామ్య పక్రియలో అతి కీలకమైన పోలింగ్ సమాచారాన్ని వెల్లడించడంలో ఇసి ఇలా మీనమేషాలు లెక్కించడం దేశ ప్రతిష్టకు కూడా భంగకరం. ఓటింగ్ శాతం వివరాలను వెల్లడించడానికి తొలి దశ పోలింగ్ ముగిశాక 11 రోజులు, రెండో దశ పూర్తయ్యాక నాలుగు రోజులూ పట్టడం విస్తుగొలుపుతోంది. అంతేగాక పోలింగ్ ముగిసిన తరువాత ప్రకటించిన దానికంటె నాలుగైదు శాతం అధికంగా జరిగిందని తుది ఓటింగ్ వివరాలు వెల్లడించడం సందేహాలను మరింత పెంచుతోంది. ఇసి డేటా విశ్వసనీయతపైనే నీలినీడలు ముసురుకుంటున్న పరిస్థితి. గత ఎన్నికలన్నిటా పోలింగ్ ముగిసిన 24 గంటల్లోనే తుది వివరాలు వెల్లడించిన కమిషన్ ఈ ఆధునిక ఇంటర్నెట్ యుగంలో ఇంత ఆలస్యం ఎందుకు చేస్తోందన్నది ఎవరికీ అంతుపట్టడం లేదు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన 48 గంటల్లోగా పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలను ఇసి తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, దీనిపై ఇసికి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్, కామన్ కాజ్ సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. మొదటి, రెండవ విడత పోలింగ్ ముగిసిన తర్వాత ఇసి వెల్లడించిన పోలింగ్ శాతం కంటే ఆ తర్వాత విడుదల చేసిన ఓటింగ్ శాతం 5-6శాతం ఎక్కువగా ఉన్నదని వచ్చిన ఆరోపణలను ఇక్కడ ఎలా విశ్లేషించాలన్నదే సమస్య. ఓటింగ్ వివరాల వెల్లడిపై ఇసిని ఆదేశించలేమని సర్వోన్నత న్యాయస్థానం సైతం చేతులెత్తేయడం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ క్రమంలో సుదీర్ఘకాలం పాటు ఎన్నికల కారణంగా ఎవరికి వారు సొంత అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

# ఎవరు అధికారం చేపట్టినా.. అప్పల స్వాగతమే

అమరావతి, ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్రంలో అధికారంలోకి ఎవరొచ్చినా ఆర్థికంగా కష్టకాలం తప్పదన్న అభిప్రాయం అధికారవర్గాల్లో వ్యక్తమవుతోంది. దాదాపు 9 లక్షల కోట్ల వరకు అప్పులు చేసినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణలో కెసిఆర్‌ను మించి, ఎపిలో జగన్ అప్పులు చేశారు. డబ్బుల పందేరమే అభివృద్ధిగా నమ్మబలికారు. కొత్తగా వచ్చే ప్రభుత్వం పాలనను కొనసాగించేం దుకు ఇప్పుడు చేస్తున్న అప్పుల కంటే మరింత ఎక్కువగా చేయాల్సివస్తుందని వారు అంటున్నారు. ప్రస్తుతం ఏటా రూ.80 వేల కోట్ల నుండి రూ.90 వేల కోట్ల వరకు అప్పు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజా ఎన్నికల్లో గెలుపుకోసం పోటీ పడి హామీలు ఇవ్వడంతో ఈ రుణం ఏ మూలకూ చాలని పరిస్థితి నెలకొంది. ఆ హామీలను అమలు చేయాలంటే ఏటా మరో రూ.50 వేలకోట్ల వరకు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో అదనపు ఆదాయం సమకూరకపోతే ఆ మొత్తాన్ని కూడా రుణాల ద్వారానే సమీకరించుకోవాల్సి ఉంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ప్రతియేటా 10 నుంచి 15 శాతం వృద్ధితో బ్జడెట్‌ను ప్రతిపాదిస్తున్నారు. 2024-25 బ్జడెట్‌ను కూడా రూ.2.80 లక్షల కోట్లకు దగ్గరగా తీసుకువచ్చారు. రానున్న పరిస్థితుల్లో జూన్. జూలైల్లో ప్రవేశపెట్టనున్న వార్షిక బ్జడెట్ మూడు లక్షల కోట్ల రూపాయలకు కూడా చేరిపోతుందన్న భావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు తమ రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం పోటీ పడటం సాధారణంగా చూస్తాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితి నెలకొంది. ఆత్మగౌరవ నినాదంతో పురుడుపోసుకున్న తెలుగుదేశం పార్టీతో పాటు, అధికార వైసిపి కూడా రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్న తీరు దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఈ రెండు పార్టీలు విడుదల చేసిన మ్యానిఫెస్టోలే దీనికి నిదర్శనం. ఎన్నికల ప్రచారంలో పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటూ, వ్యక్తిగత దూషణలకు కూడా వెనకాడని ఈ పార్టీలు కేంద్రంతో పోరాడి రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవడంలో మాత్రం దొందూ దొందేగా వ్యవహరిస్తున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అట్టహాసంగా విడుదల చేసిన వైసిపి మ్యానిఫెస్టోలో ఏ అంశాలనైతే విస్మరించారో, అవే అంశాలు బిజెపి, టిడిపి, జనసేన కూటమి నాయకులు మంగళవారం విడుదల చేసిన కూటమి మ్యానిఫెస్టోలోనూ కనిపించకపోవడం కేవలం యాదృచ్ఛికం కాదు. ఉద్దేశ్యపూర్వకంగా రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే! భావి తరాలకు తీరని అన్యాయం చేయడమే! ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడం అభివృద్ధికి ఎంత కీలకమో ప్రత్యేకంగా




చెప్పనవసరం లేదు. వీటిలో ఒక్కదానిని కూడా ప్రస్తావించకుండా అధికారపక్షంతో పాటు, ప్రధాన ప్రతిపక్షం ఎన్‌డిఎ కూటమి కూడా మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అభివృద్ధికి అవసరమైన అంశాలను తాము విస్మరించిన తీరును గుర్తించకుండా ప్రజలను భ్రమల్లో ముంచెత్తడానికే టిడిపి, వైసిపిలు పోటీ పడి సంక్షేమ పథకాలను ప్రకటించినట్టు కనిపిస్తోంది. పథకాల ప్రకటనలో ఎవరు గొప్ప అంటూ జరిగే రచ్చలో అసలు విషయాన్ని పక్కకు నెట్టేసి పబ్బం గడుపుకోవాలన్నది వారి వ్యూహంగా కనిపించింది. నిరుద్యోగాన్ని రూపుమాపడం, అధిక ధరలకు కళ్లెం వేయడం వంటి నిత్యజీవిత సమస్యలపై హామీలు లేవు. ఏళ్ల తరబడి ఊరిస్తూనే ఉన్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి సమస్యలపై కూడా ఆ పార్టీలది ఇదే వైఖరి! అధికారంలోకి వస్తే 33 వేల కోట్ల రూపాయల పోలవరం సెస్‌ను రాష్ట్ర ప్రజలపై మోపుతామంటూ చేసిన ప్రకటన బిజెపి ముందు మరింత సాగిలపడటానికి నిదర్శనం. విభజన చట్టం ప్రకారం జాతీయ ప్రాజెక్టుగా పోలవరం పునరావాస, పునర్నిర్మాణ ఖర్చును కేంద్రం భరించాల్సిందే. రాష్ట్ర హక్కుగా వచ్చిన దాన్ని సాధించడం మాని అంత తీవ్రమైన భారం ప్రజలపై మోపడమేమిటి? సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితుల్ని బిచ్చగాళ్లుగా మార్చడం దారుణం. దీనిపై టిడిపి, వైసిపిలు తమ వైఖరులను వెల్లడించాల్సి ఉంది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులు ఉద్యమిస్తూనే ఉన్నారు. చట్ట ప్రకారం తమకు హక్కైన పునరావాసం కోసం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు పోరాడుతూనే ఉన్నారు. మ్యానిఫెస్టోల మాయాజాలంతో ఈ ఆకాంక్షల గొంతు నులమడానికి చేస్తున్న ప్రయత్నాలు విఫలం కాక తప్పవు. అందుకే అధికారంలోకి ఎవరు వచ్చినా గత వాసనల జోలిక పోకుండా ముందుకు సాగాలి.

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం



న్యూఢిల్లీ,ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో సంచలనం నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ స్కాం మొత్తం కేసీఆర్‌కు తెలిసే జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ అధికారులు కోర్టుకు చెప్పడం సంచలనంగా మారింది. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసంలో కవిత తన టీం సభ్యులను కేసీఆర్‌కు పరిచయం చేశారని.. ఈ సందర్భంగా లిక్కర్ వ్యాపారం గురించి వారి వద్ద నుంచి కేసీఆర్ అడిగి తెలుసుకున్నారని ఈడీ తెలిపింది. కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనల సందర్భంగా ఈడీ కేసీఆర్ ప్రస్తావనను తీసుకు వచ్చింది.ఢిల్లీ అధికారిక నివాసంలోనే లిక్కర్ స్కాం భాగస్వాములను కేసీఆర్‌కు పరిచయం చేసిన కవిత.ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక నిందితుడుగా ఉన్న గోపీ కుమరన్.. ఈ స్కాంలో కేసీఆర్ పాత్రపై స్పష్టంగా రికార్డు చేశారని ఈడీ తెలిపింది. కేసీఆర్ అధికారిక నివాసంలో జరిగిన భేటీలో మద్యం వ్యాపారంలో వివరాలతో పాటు లంచంగా ఇచ్చిన డబ్బులు.. ఇతర వివరాల గురించి మాట్లాడుకున్నారని ఈడీ స్పష్టం చేసింది. ఈడీ వాదనలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలోనూ సంచలనంగా మారనున్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చినప్పటి నుండి ఎప్పుడూ కేసీఆర్ అనే పేరు ప్రస్తావన రాలేదు. ఈ వ్యవహారం అంతా కేసీఆర్‌కు తెలియదనే అనుకున్నారు. కేసు బయటకు వచ్చిన తర్వాత ఓ సందర్భంలో కవితపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఈ కేసు విషయంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా కవితకు అండగా నిలిచింది. న్యాయపరమన సాయం అందించింది. మొదట్లో ఈడీ విచారణకు పిలిచినప్పుడు అరెస్ట్ చేయకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకున్నారు. అన్నీ కేసీఆర్ కనుసన్నల్లోనే జరిగినప్పటికీ.. ఎప్పుడూ ఆయన పేరు తెర ముందుకు రాలేదు. అనూహ్యంగా ఈడీ .. ఈ స్కాం గురించి మొత్తం ముందే కేసీఆర్‌కు తెలుసని వాదించడం అనూహ్యంగా మారింది. గోపికుమరన్ అనే నిందితుడు... ఎప్పుడో తన వాంగ్మూలంలో స్పష్టంగా రికార్డు చేసి ఉంటే ఇప్పటి వరకూ ఏ దశలోనూ ఆ విషయాన్ని కోర్టులకు చెప్పడం లేదా.. మరో విధంగా బయటకు తెలిసేలా చేయకపోవడం రాజకీయవర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. ఈడీ ఆషామాషీగా కేసీఆర్ ప్రస్తావన తీసుకు వచ్చి ఉండదని.. ఖచ్చితంగా ఆయనను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయని అందుకే కోర్టు ముందు పెట్టారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారు. అప్పట్నుంచి జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ పేరు బయటకు రావడంతో బీఆర్ఎస్‌లోనూ గందరగోళం ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది.

# హెచ్‌సీయూకి అంతర్జాతీయ గుర్తింపు




హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా అత్యుత్తమ విద్యాసంస్థగా చోటు దక్కించుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ కోర్సులు అభ్యసించే విద్యార్థుల కోసం నిర్దిష్టమైన ప్రమాణాలు పాటిస్తున్న విద్యా సంస్థలను స్టడీ అబ్రాడ్ ఎయిడ్ సంస్థ ఈ ఏడాది ఎంపిక చేసింది. ఈ జాబితాలో హెచ్సీయూకు చోటు దక్కింది.మొత్తం 20 ఆసియా దేశాల్లోని 3,349 విద్యా సంస్థల్లోని విద్యా ప్రమాణాలను ఈ సంస్థ పరిగణనలోకి తీసుకుంది. వాటిపై అధ్యయనం చేసి, క్షుణ్ణంగా పరిశీలించి.. ఇందులో 12 శాతం అత్యుత్తమ విద్యాసంస్థలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం చోటు దక్కించుకుంది. ఈ జాబితాలో స్థానం సంపాదించినందుకు సంతోషంగా ఉందని హెచ్‌సీయూ వీసీ ప్రొ.బీజేరావు తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థులకు తమ వర్సిటీ మొదటి ఎంపికగా ఉండేలా కృషి చేస్తామని అన్నారు.

### శ్రీధర్ రెడ్డి హత్యపై సమగ్ర విచారణ

హైదరాబాద్, భారాస నేత శ్రీధర్‌రెడ్డి హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ ఆ పార్టీ నేత ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర డీజీపీ రవిగుప్తాకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీధర్‌రెడ్డి హత్య కేసు నిందితులను శిక్షించాలని డీజీపీని కోరినట్లు చెప్పారు. 'హత్య జరిగి నాలుగు రోజులైనా, మంత్రి జూపల్లి కృష్ణారావు మీద ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు

# సందేశ్‌ఖాలీ కేసులో సీబీఐ తొలి ఛార్జ్‌షీటు దాఖలు

బసిర్‌హత్, దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సందేశ్‌ఖాలీ కేసులో తొలి ఛార్జ్‌షీటును సీబీఐ దాఖలు చేసింది. ఇక ప్రధాన నిందితుడు షాజహాన్ షేక్ సహా నిందితులందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సీబీఐ పేర్కొంది. బసిర్‌హత్ ప్రత్యేక కోర్టుకు సీబీఐ ఛార్జ్ షీట్ సమర్పించింది. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన కోట్లాది రూపాయల రేషన్ పంపిణీ కుంభకోణానికి సంబంధించిన సంబంధాలు, రాష్ట్ర మాజీ ఆహార మంత్రి జ్యోతి ప్రియా మల్లిక్‌తో సంబంధాలతో సహా షాజహాన్, అతని సహచరులపై వచ్చిన ఆరోపణలపై ఛార్జ్‌షీటులో పేర్కొంది.జనవరి 5న సందేశ్‌ఖాలీలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై షాజహాన్ సహచరులు మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. అనంతరం టీఎంసీ నాయకుడు షాజహాన్ షేక్, అతని సోదరుడు, మరో ఐదుగురిపై సీబీఐ నేరపూరిత కుట్ర, హత్యాయత్నం కింద అభియోగాలు మోపినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. ఈ కేసులో తొలి ఛార్జ్‌షీటును బసిర్‌హత్ ప్రత్యేక కోర్టులో సోమవారం దాఖలు చేసినట్లు వారు తెలిపారు. హాజహాన్ షేక్, అతని సోదరుడు అలోమ్‌గిర్, సహచరులు జియావుద్దీన్ మొల్లా, మఫుజర్ మొల్లా, దిదర్‌బక్ష్ మొల్లా సహా ఏడుగురిపై చార్జ్‌షీట్ ఉందని పేర్కొన్నారు.నిందితులపై ఐపీసీ సెక్షన్లు 120-బీ (నేరపూరిత కుట్ర), 307 (హత్యాయత్నం) అల్లర్లు, చట్టవిరుద్ధమైన అనేక ఇతర అభియోగాలు నమోదు చేసింది. కోల్‌కతాకు 80 కిలోమీటర్ల దూరంలో



సందేశ్‌ఖాలీ ప్రాంతం ఉంది. హాజహాన్, అతని అనుచరులు లైంగిక వేధింపులు, భూకబ్జాలకు పాల్పడినట్లు మహిళలు ఆరోపించారు. జనవరి 5న జరిగిన ఘటనలకు సంబంధించి మూడు కేసుల్లో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. ఫిబ్రవరి 29న షాజహాన్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయగా.. మార్చి 6న సీబీఐ కస్టడీలోకి తీసుకుంది. ఇక సందేశ్‌ఖాలీ బాధితులను ప్రధాని మోడీ పరామర్శించి ఓదార్చారు. అంతేకాకుండా బాధితురాలికి లోక్‌సభ సీటు కూడా బీజేపీ ఇచ్చింది. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com